నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శనివారం 25-12-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 118 | పేజీలు:4 | వెల: రూ.1/-

పుట్టిన వెంటనే ఆధార్ కార్డులు: సీఎస్ కీలక ఆదేశాలు

హైదరాబాద్, డిసెంబర్ 24: ఆధార్ కార్డుల జారీ విషయంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఏటా ఆరు లక్షల మంది చిన్నారులు జన్మిస్తున్నారని, పుట్టిన వెంటనే వారందరికీ ఆధార్ కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులును ఆదేశించారు. రాష్ట్రంలో ఐదేళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డులు జారీ చేయాలని సూచించారు.

రాష్ట్రంలోని అందరికీ ఆధార్ కార్డులు జారీ చేయడంతోపాటు వారి వ్యక్తిగత మొబైల్ నంబర్లకు ఆధార్ కార్డులను అనుసంధానం చేయాలని సూచించారు. అధికారులతో నిన్న నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎస్ ఈ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని మండలాల్లోనూ ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సోమేశ్ కుమార్ ఆదేశించారు.

యాసంగిలో వరిపంట వేయాలా వద్దా కేంద్రం సూటిగా చెప్పాలి

- మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 24:యాసంగిలో వరిపంట వేయాలా.. వద్దా? కేంద్రం సూటిగా చెప్పాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ఢిల్లీ లో రైతుల కోసం కాకుండా తమ రాజకీయాల కోసం తమ పెద్దలతో మాట్లా డుతున్నారని.. ధాన్యం సేకరణ పూర్తిగా కేంద్రం భాద్యతే దాన్నుంచి తప్పుకునే ప్రయత్నంలో ఇవన్నీ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.

మంచి చేస్తే దేశమంతా తిరిగి కేంద్రం మంచి చేసిందని చెబుతాం. చెడు చేస్తే దానికి తగ్గట్టే వ్యవహరిస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ మీద కోపం, అధికార దాహంతో బీజేపీ తెలంగాణను ఇబ్బంది పెట్టాలని చూస్తోందని ఆగ్రహించారు.

కేసీఆర్ మరోసారి అధికారంలోకి రాకూడదని.. బీజేపీ నేతలు కుట్ర పన్నారని వారి కుట్రలను ఛేదిస్తామని హెచ్చరించారు. బీజేపీ ని ఎదుర్కోవడానికి మా వ్యూహం మాకుందన్నారు. మంత్రులను అవమాన పరిచి ఢిల్లీ నుంచి పంపితే భవిష్యత్ లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

జాతీయ పార్టీల నేతలు ఢిల్లీకి పైరవీల కోసం వెళతారని తాము తెలంగాణ ప్రయోజనాల కోసం వెళతామని పేర్కొన్నారు. అడుక్కోవడానికి తాము బిచ్చగాళ్ళం కాదు తెలంగాణ నేతలను బీజేపీ బిచ్చగాళ్లుగా కేంద్రం చూస్తోందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.

పొన్నవరంలో సీజేఐ.. ఎన్వీ రమణకు అపూర్వ స్వాగతం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ ఎన్వీ రమణకి ఏపీలో ఘన స్వాగతం లభించింది. శుక్రవారం స్వగ్రామమైన కృష్ణా జిల్లా పొన్నవరానికి చేరుకున్నారు. సీజేఐ హోదాలో తొలిసారి పొన్నవరం వచ్చిన జస్టిస్ ఎన్వీ రమణకు ఎడ్ల బండిపై అధికారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. వేదపండితులు మంత్రోచ్చారణతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. గ్రామస్థులు ఆయనకు శాలువాలు కప్పి, గజమాలతో సన్మానించారు. ఆయనకు పలు రకాల కానుకలు అందించారు. ఆయనకు వెండినాగలి కూడా బహూకరించారు. అనంతరం సంప్రదాయ ఎడ్లబండిపై మేళతాళాలతో ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా దారిపొడవునా ఆయనపై పూలవర్షం కురిపించారు. గ్రామస్తులు ఆయనను సత్కరించారు.

అంతకుముందు, జస్టిస్ ఎన్వీ రమణకు తెలంగాణ-ఆంధ్రా సరిహద్దు వద్ద ఘనస్వాగతం లభించింది. రోడ్డుకు ఓవైపుగా త్రివర్ణ పతాకాలు చేతబూనిన విద్యార్థినులు నిల్చుని ఆయనకు నీరాజనాలు పట్టారు. జస్టిస్ ఎన్వీ రమణ తన వాహనంలోంచి పైకి లేచి నిల్చుని వినమ్రంగా అందరికీ నమస్కరిస్తూ ముందుకు సాగారు.

ఆన్ లైన్ ఆడిటింగ్‌లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్

హైదరాబాద్, డిసెంబర్ 24:ఇప్పటికే అభివృద్ధిలో దేశంలో అగ్రగామిగా నిలిచిన తెలంగాణ అనేక అవార్డులు రివార్డులు సొంతం చేసుకుంటోంది. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ సైతం ఇప్పటికే అనేక కేంద్ర ప్రభుత్వ అవార్డులను గెలుచుకుంది. తాజాగా గ్రామ పంచాయతీల ఆన్ లైన్ ఆడిటింగ్ లో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది. గత ఏడాది కూడా తెలంగాణ ఆన్ లైన్ ఆడిటింగ్ లో నెంబర్ వన్ గా నిలవడం విశేషం. అదే ఒరవడిని కొనసాగిస్తూ వరుసగా రెండో సారి కూడా తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ఈ మేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ను అభినందిస్తూ లేఖ రాసింది. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ జాయింట్ సెక్రెటరీ సేథీ, ఇందుకు సంబంధించిన వివరాలను ఆ లేఖలో పేర్కొన్నారు. దేశంలో ఆన్ లైన్ ఆడిటింగ్ లో తెలంగాణ రాష్ట్రం మిగతా రాష్ట్రాలకు లీడ్ రోల్ పోషిస్తున్నట్లు ఆ లేఖలో అభినందించారు.

కేంద్ర ఆర్థిక సంఘం ద్వారా స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధుల వినియోగంపై ఎప్పటికప్పుడు ఆడిటింగ్ నిర్వహిస్తున్నది. 2020-21 వ సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగం విషయమై ఆన్లైన్ ఆడిటింగ్ నిర్వహిస్తూ అందుకు సంబంధించిన మార్గదర్శకాలను కేంద్ర పంచాయతీరాజ్ శాఖ జారీ చేసింది. వాటికనుగుణంగా ఆయా రాష్ట్రాల్లోని స్థానిక సంస్థలు తాము చేసిన నిధుల ఖర్చును ఆన్ లైన్ లోనే అందిస్తున్నది. ఈ విధంగా నిర్ణీత గడువు కంటే ముందే వందకు వంద శాతం ఆన్లైన్ ఎడిటింగ్ పూర్తిచేసిన తెలంగాణ, దేశం లో నెంబర్ వన్ గా ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో 72 శాతం తో తమిళనాడు, 60 శాతం తో ఆంధ్ర ప్రదేశ్ దేశ్, 59% తో కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. మిగతా రాష్ట్రాలు 25 శాతానికి లోపే ఆన్లైన్ ఆడిటింగ్ పూర్తి చేసి వెనుకబడ్డాయి. కాగా 2019-20 సంవత్సరానికి 14వ ఆర్థిక సంఘం నిధులు వినియోగం పై నిర్వహించిన ఆన్లైన్ ఆడిటింగ్ లో కూడా తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలవడం విశేషం. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తున్నాయి అని, దేశానికి ఆదర్శంగా ఉన్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన పల్లె ప్రగతి వంటి పథకాలు, మంత్రి కేటీఆర్ డైనమిక్ లీడర్ షిప్ మన పల్లెలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాయని చెప్పారు.

హైకోర్టు ఆదేశాలు గౌరవిస్తాం: వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్

హైదరాబాద్, డిసెంబర్ 24:ఒమిక్రాన్ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్న హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తామని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చెప్పారు. కోర్టు నుంచి ఆర్డర్ కాపీ అందలేదని, అందిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపడతామన్నారు. ఎయిర్‌పోర్టులో అందరికీ టెస్టులు చేస్తున్నామని చెప్పారు. టెస్టుల సంఖ్య పెంచాల్సిందిగా సీఎం చెప్పినట్లు తెలిపారు. థర్డ్ వేవ్ వచ్చినా తట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఈఎల్) సహకారంతో విద్యాసగర్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆస్పత్రి (డీడీహెచ్)లో రూ.5 కోట్లతో నూతనంగా నిర్మించిన బ్లీయూ భవనం, ఆపరేషన్ థియేటర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎంఈఈఎల్ డైరెక్టర్లు పి.సుధారెడ్డి, పి.రమారెడ్డి, డీడీహెచ్ ఆర్సీ చైర్మన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడారు. మహిళల విద్య కోసం స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఎంతో కృషి చేశారని, ఆమె ఆశయాలను అందరూ కలిసి ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు.

నెల లేదా 2 నెలలకోసారి ఆరోగ్యశ్రీ బిల్లులు

ఫ్రంట్‌లైన్ వారియర్లకు కోవిడ్ వ్యాక్సిన్ బూస్టర్ డోసు, చిన్నపిల్లలకు టీకా వేసే విషయమై కేంద్రం స్పందించడం లేదని మంత్రి చెప్పారు. ఒమిక్రాన్ వ్యాప్తి నేపథ్యంలో పలు దేశాలు బూస్టర్ డోసులు ఇస్తున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. ఈ నెలాఖరులో ఢిల్లీలో జరిగే రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశానికి వెళ్లే అవకాశం ఉందని, ఆ సందర్భంగా మరోసారి కేంద్రంతో మాట్లాడతానని తెలిపారు. ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో లేకుండా ఇక నుంచి నెల లేదా రెండు నెలలకు ఒకసారి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కీలక దశకు చేరుకున్న ఉద్యోగుల విభజన

హైదరాబాద్, డిసెంబర్ 24: ఉద్యోగుల విభజన కీలక దశకు చేరుకుంది. ఉద్యోగ, ఉపాధ్యాయుల జిల్లా కేడర్ కేటాయింపులు మొత్తం పూర్తయ్యాయి. వారంతా దాదాపు తమకు కేటాయించిన జిల్లాలకు వెళ్తున్నారు. ఈ రిపోర్టింగ్ ప్రక్రియ ఒకట్రెండు రోజుల్లో ముగియనుంది. ఇక జోనల్, మల్టీజోనల్‌కు సంబంధించి కొన్ని శాఖల్లో కేటాయింపులు జరుగుతున్నాయి. అన్ని ప్రభుత్వ విభాగాల్లో ప్రక్రియ రెండు, మూడు రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాల సమాచారం. దీంతో అన్ని స్థాయిల్లోనూ ఉద్యోగుల లెక్క పక్కాగా తెలిసే వీలుందని ప్రభుత్వం భావిస్తోంది.

అయితే ఇప్పటివరకూ జరిగిందంతా కేడర్ విభజన మాత్రమేనని, ఎవరు ఏ జిల్లా, జోన్, మల్టీజోన్ అనే దానిపైనే ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని ఉద్యోగ సంఘాలు అంటున్నాయి. పనిచేసే చోటు నుంచి రిలీవ్ కాకుండా కొత్త జిల్లాల్లో రిపోర్టు చేయడాన్ని కేడర్ విభజనగా తీసుకోవాలే తప్ప కొత్త ప్రాంతంలో వెంటనే పనిచేయాలన్నట్లు కాదని ప్రభుత్వ వర్గాలూ స్పష్టం చేస్తున్నాయి. జిల్లాలవారీ విభజనతోపాటే భార్యాభర్తలు, వికలాంగుల బదిలీలు, ఇతర అభ్యంతరాలను స్వీకరించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ రకమైన అప్పీళ్లను పరిశీలించాక కొన్ని మార్పుచేర్పులు జరిగే వీలుంది. మొత్తమ్మీద వచ్చే నెల 20 నాటికి క్షేత్రస్థాయి విభజన తుది దశకు చేరుకుంటుందని అధికార వర్గాలు అంటున్నాయి. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం కేడర్ విభజన తక్షణ అవసరం కావడంతో ఈ కసరత్తు పూర్తవుతోందని ఓ ఉన్నతాధికారి తెలిపారు.

ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులంతా పాస్

హైదరాబాద్, డిసెంబర్ 24: తెలంగాణ ఇంటర్ ఫస్టియర్ ఫలితాలపై మంత్రి సబిత కీలక ప్రకటన చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో ఫెయిలైన 51 శాతం మంది అంటే 2 లక్షలా 30 వేల మంది విద్యార్థులందరినీ పాస్ చేస్తున్నట్లు ప్రకటించారు. కనీస మార్కులతో అందరినీ పాస్ చేస్తున్నామన్నారు. అందరినీ పాస్ చేయడం ఇదే చివరి సారని, భవిష్యత్తులో ఇలా చేయబోమన్నారు. విద్యార్థులంతా చదువుకోవాల్సిందేనని సబిత స్పష్టం చేశారు.

సినిమా టికెట్ల ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, డిసెంబర్ 24: తెలంగాణలో సినిమా టికెట్ల ధర పెంపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిర్మాతల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రేట్ల పెంపుపై సర్కార్‌కు అధికారుల కమిటీ సిఫారసుల ప్రతిపాదనల మేరకు రేట్లు పెంచుకునేందుకు తెలంగాణ సర్కార్ అనుమతి ఇచ్చింది. ఏసీ థియేటర్లలో కనిష్టం రూ. 50.. గరిష్టం రూ. 150. మల్టీప్లెక్స్‌ల్లో కనిష్టం రూ. 100.. గరిష్టం రూ. 250 మల్టీప్లెక్స్‌ల్లో రిక్లైనర్ సీట్లకు గరిష్టంగా రూ.300 టికెట్ ధరలకు జీఎస్టీ, నిర్వహణ చార్జీలు అదనంగా ఉంటాయి.

థర్డ్ వేవ్ వచ్చినా తట్టుకునే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం: హరీశ్

హైదరాబాద్, డిసెంబర్ 24: ప్రజల ఆరోగ్యం కోసం బస్తీ దవాఖానాలను టీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తోంది. హైదరాబాదులో ఇప్పటికే 30కి పైగా బస్తీ దవాఖానాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. బస్తీ దవాఖానాలను మున్సిపాలిటీలకు కూడా విస్తరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఒమిక్రాన్ కేసుల సంఖ్య పెరుగుతోందని హరీశ్ తెలిపారు. ఒమిక్రాన్ వ్యాప్తి ఎక్కువగా ఉన్నప్పటికీ, దాని తీవ్రత మాత్రం తక్కువేనని చెప్పారు. కరోనా థర్డ్ వేవ్ వచ్చినా తట్టుకునే విధంగా అన్ని చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. కరోనా కేసుల వైద్యం కోసం అదనపు పడకలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారని చెప్పారు. ఇప్పటికే హైదరాబాదులో 1,400 పడకలను ఏర్పాటు చేశామని? నీలోఫర్ ఆసుపత్రిలో 800 పడకలు, మరో 6 ఆసుపత్రుల్లో 100 బెడ్స్ చొప్పున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 24 లక్షల హోమ్ ఐసోలేషన్ కిట్లను రెడీగా ఉంచామని అన్నారు.

పేదలకు అన్ని రకాల వైద్య సేవలను అందించేలా కేసీఆర్ ఆదేశాలను జారీ చేశారని హరీశ్ చెప్పారు. పేదల వైద్యం కోసం ఎక్కువ నిధులను ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని కేంద్ర ప్రభుత్వమే కితాబునిచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరూ రెండు డోసుల వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని చెప్పారు. కోవిడ్ లక్షణాలు ఏమాత్రం కనిపించినా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

మరోపక్క, రాష్ట్ర వ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని హరీశ్ అన్నారు. బూస్టర్ డోస్ తో పాటు చిన్నపిల్లల వ్యాక్సినేషన్ పై కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా స్పష్టత రాలేదని చెప్పారు.

క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి వేడుకల సందర్భంగా జనం పెద్ద ఎత్తున గుమికూడకుండా ఆంక్షలు విధించాలన్న హైకోర్టు ఆదేశాలపై స్పందిస్తూ.. హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తామని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

శిల్పాచౌదరికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు

హైదరాబాద్, డిసెంబర్ 24:చీటింగ్ కేసులో అరెస్టయిన శిల్పా చౌదరికి ఉప్పర పల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ ని మంజూరు చేసింది. కాగా నేడు చంచల్ గూడ జైలు నుండి ఆమె విడుదలయింది. ఈ ఏడాది నవంబర్ 27న శిల్పా చౌదరిని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. దివ్యారెడ్డి కేసులో గతంలోనే ఆమెకు బెయిల్ మంజూరు చేసింది. పుప్పాలగూడకు చెందిన దివ్యారెడ్డి తొలుత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగు చూసింది. ఆ తర్వాత పలువురు వరుసగా శిల్పా చౌదరి ద్వారా తాము మోసపోయినట్టుగా పోలీసులను ఆశ్రయించారు. రోజుకొకరు శిల్పా చౌదరి తమ వద్ద నుండి డబ్బులు తీసుకొని మోసపోయామని ఫిర్యాదులు చేశారు.కాగా ఈ కేసుకు సంబంధించిన వారెవరిని కూడా కలవకూడదని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ప్రతి శనివారం నాడు పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలని ఆదేశించింది. పోలీసుల విచారణకు సహకరించాలని కూడా కోర్టు కోరింది. శిల్పా చౌదరిని మూడు దఫాలు నార్సింగి పోలీసులు తమ కస్టడీలోకి తీసుకొని విచారించారు. కానీ శిల్పా చౌదరి మాత్రం నోరు మెదపలేదు. మల్టీస్పెషాలిటీ ఆసుపత్రుల్లో శిల్పా చౌదరి పెట్టుబడులు పెట్టినట్టుగా పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసుల విచారణలో శిల్పా చౌదరి నోరు మెదపలేదు.

పబ్స్ పై ఆంక్షలు - రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు - సీపీ అంజనీకుమార్

హైదరాబాద్, డిసెంబర్ 24:ఇప్పటికే పలు పబ్ లపై పోలీసులు కొరడా ఝుళిపించారు. కొత్త సంవత్సరం రానున్న నేపథ్యంలో పబ్ లలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కొన్ని పబ్‌లపై ఫిర్యాదులు అందాయన్నారు. పబ్ లల్లో మైనర్లకు మద్యం సరఫరా చేయవద్దని తెలిపారు. రూల్స్ అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని సీపీ అంజనీకుమార్ హెచ్చరించారు.రూల్స్ పాటించకుండా అర్ధరాత్రి వరకు నడిపే పబ్‌లపై చర్యలు తీసుకొంటామన్నారు.పబ్‌ల్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేస్తున్నారని వెల్లడించారు.తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని చెప్పారు.

నౌకలో ఘోర అగ్ని ప్రమాదం.. 36 మంది సజీవదహనం

ధాకా, డిసెంబర్ 24:: బాంగ్లాదేశ్ లో ఘోర ప్రమాదం జరిగింది. ఓ మూడంతస్తుల నౌకలో మంటలు చెలరేగిన ఘటనలో 36 మంది సజీవదహనమయ్యారు.

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదం ధాకాకు 250 కిలోమీటర్ల దూరంలోని రఖకాకరి ప్రాంతంలోని నదిలో జరిగింది. ఈ తెల్లవారుజామున దుర్ఘటన సంభవించింది.

ధాకా నుంచి బరుంగా వెళ్తుండగా తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో నౌకలో మంటలు చెలరేగాయి. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు.

ప్రమాద సమయంలో నౌకలో దాదాపు 500 మంది ఉన్నారు. ప్రాణాలు కాపాడుకోవడానికి వీరిలో చాలా మంది నదిలోకి దూకేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దాదాపు 100 మందిని బారిసాల్ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నదిలోకి దూకినవారిలో కొందరు నీటిలో మునిగిపోయారు. మునిగిపోయిన వారి కోసం గాలింపు జరుగుతోంది.

నల్గొండలో దారుణం: ఇద్దరి పిల్లలకు విషమిచ్చి.. ఉరేసుకున్న తండ్రి

హైదరాబాద్, డిసెంబర్ 24:దామరచర్ల మండలం నునవత్ తండాలో విషాదం చోటు చేసుకుంది. ఆ ఇంట ఏం జరిగిందో.. ఓ తండ్రి తన ఇద్దరి పిల్లలకి విషమిచ్చి, తర్వాత అతను కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాల కారణంగా ఈఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

పుస్తక పరిచయ సభ

ఆహ్వానం



ప్రమోద్ ఆవంచ

గుండె చప్పుళ్ళు

కవితా సంకలనం

తేది: 26-12-2021 (ఆదివారం)

సమయం : ఉ॥ 10.00 గంటలకు

స్థలం: UTF భవన్, నల్లగొండ.

ముఖ్య అతిథి:

యన్. వేణుగోపాల్

సంపాదకులు, వీక్షణం మాస పత్రిక

పుస్తకావిష్కరణ:

డా॥ సుంకిరెడ్డి నారాయణ రెడ్డి

ప్రముఖ సాహితీవేత్త

సభాధ్యక్షులు:

డా॥ పగడాల నాగేందర్

ప్రముఖ కవి, విమర్శకులు

ఆత్మీయ అతిథులు

బైరెడ్డి కృష్ణారెడ్డి
ప్రముఖ కవి

మునాస వెంకట్
ప్రముఖ కవి

వేదాంత సూరి
ప్రముఖ జర్నలిస్ట్

పాలకుర్తి కృష్ణమూర్తి
అధ్యక్షులు, తెలంగాణ పెన్షనర్స్ & రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

డా॥ మహ్మద్ అసేనా
కవి, రచయిత

మోత్కూరు శ్రీనివాస్
కవి

నిర్వహణ: సిలివేరు సాహితీ కళాపీఠం,
అనంతుడు ఫౌండేషన్
వి హెల్ప్ వాలంటరీ ఆర్గనైజేషన్

చరిత్రలో నేటినిజం



కం॥ పరిపరితిథిమల - జాతన -
పరియున్నది వెలిఱి సంనిలింపన్
పరియును నీరజనేత్రుల
వరశతమును "రామదేవు బాబా"పైనన్ !!

(డిసెంబర్ 25 రాందేవ్‌బాబా పుట్టిన రోజు...) -రాధశ్రీ

సెల్: 9494481210

సుపరిపాలనకు నిలువెత్తు రూపం అటల్ బిహార్ వాజ్‌పాయ్

(25 డిసెంబర్ అటన్ బిహారీ వాజ్‌పాయ్ జన్మదినాన్ని 'జాతీయ సుపరిపాలన దినం'గా పాటిస్తున్న సందర్భంగా)

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ జన్మదినం సందర్భంగా 25 డిసెంబర్ రోజున దేశవ్యాప్తంగా 'జాతీయ సుపరిపాలన దినం' ఘనంగా నిర్వహించుట 2014 నుంచి ఆనవాయితీగా మారింది. దేశ ప్రజలకు పారదర్శక, జవాబుదారీ పాలనను రుచి చూపిన మహానుభావుడు 'భారత రత్న' అటల్ బిహారీ వాజ్‌పాయ్ జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం 'జాతీయ సుపరిపాలన దినం (సుశాసన్ దివస్)' ప్రవేశ పెట్టింది. దేశవ్యాప్తంగా డిసెంబర్ 20-26 తేదీల్లో 'జాతీయ సుపరిపాలన వారోత్సవాలు' కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తూ, 'గ్రామాభివృద్ధి దిశగా సుపరిపాలన ((ప్రశాసన్ గావ్ కీ ఓర్)' నినాదంతో నిర్వహిస్తున్నారు. పారదర్శకత, జవాబుదారీతనం పునాదుల మీద ప్రభుత్వ పాలన ఆధారపడినపుడు మాత్రమే అన్ని వర్గాల ప్రజలకు న్యాయ పాలన ఫలాలు అందుతాయని వాజ్‌పాయ్ నమ్మకం. జాతీయ సుపరిపాలన వారోత్సవాల్లో గ్రామీణ సమాజ కృషికి పెద్ద పీట వేయడం, పేదరిక నిర్మూలన దిశగా అడుగులు పడడం, అసమానతలను తగ్గించడం జరుగుతుంది. గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సుసాధ్యం అవుతుందనే బహిరంగ రహస్యాన్ని మరువకుండా, పౌర కేంద్రిత (సిటిజన్-ఫస్ట్) సుపరిపాలన నిజం కావడానికి ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది. సుపరిపాలనలో భాగంగా నవజాత శిశువులకు ఆసుపత్రుల్లోనే ఆదార్ నమోదు, దేశవ్యాప్తంగా విస్తరించబడిన 6,000లకు పైగా రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సేవలు అందించడం, కాలుష్య నివారణ చర్యలను చేపట్టడం లాంటి అంశాలు చేబడుతున్నారు. 75-ఏండ్ల స్వేచ్ఛా భారతంలో స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా అనేక సుపరిపాలన సంస్కరణలు వస్తున్నాయి. సుపరిపాలన వారోత్సవాల్లో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం, మెరుగైన సేవల విస్తరణ లాంటివి నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ స్థాయి నుంచి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామపంచాయితీ స్థాయి వరకు సుపరిపాలన దిశగా పలు కార్యక్రమాలు కార్యరూపం దాల్చుతున్నాయి.

అటల్ బిహారీ అద్వితీయ అయస్కాంత వ్యక్తిత్వం:

25 డిసెంబర్ 1924న కృష్ణ దేవి-కృష్ణ బిహారీ వాజ్‌పాయ్ దంపతులకు మధ్యప్రదేశ్, గ్వాలియర్‌లో జన్మించిన అటల్ బిహారీ వాజ్‌పాయ్ పాఠశాల విద్య సరస్వతీ శిశుమందర్-గ్వాలియర్, ఉన్నత పాఠశాల-బర్నగర్, మహారాణి లక్ష్మిబాయ్ కళాశాల-గ్వాలియర్‌లో బిఎ, డిఏవి కాలేజ్-కాన్పూర్‌లో యంఏ (పొలిటికల్ సైన్స్) పూర్తి చేశారు. 1942లో తన 16వ ఏట ఆర్‌యస్‌యస్‌లో చురుకైన వ్యక్తిగా పేరు తెచ్చుకొని, క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో 24 రోజులు జైలు పాలైనారు. గ్వాలియర్ ఆర్య సమాజ ఉద్యమంలో చురుకైన కార్యకర్తగా 1944లో కార్యదర్శిగా, 1939లో ఆర్‌యస్‌యస్ స్వయం సేవక్‌గా సేవలు అందించారు. బాబాసాహెబ్ ఆప్టే ప్రేరణతో 1940-44 మధ్య ఆఫీసర్స్ ట్రేనింగ్ క్యాంప్ హాజరై, 1947లో ఆర్‌యస్‌యస్ 'ప్రచారక్'గా బాధ్యతలు చేపట్టారు. దేశ విభజన దాడులతో న్యాయ డిగ్రీ పూర్తి చేయలేక పోయిన అటల్ బిహారీ యూపీలో ఆర్‌యస్‌యస్ 'విస్తారక్'గా సేవలు అందించారు. దీనదయాల్ ఉపాధ్యాయ నడుపుతున్న పత్రికలు రాష్ట్రధర్మ, పంచజన్య, స్వదేశీ, వీర్ అర్జున్ లాంటి పత్రికల్లో పని చేశారు.

స్వయం సేవకుడి నుంచి ప్రధాని దాకా:

ఆర్‌యస్‌యస్ సంస్థతో పాటు దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రేరణతో భారతీయ జన సంఘ్ పార్టీలో చేరి, శ్యాం ప్రసాద్ ముఖర్జీ అనుచరుడిగా 1957లో జరిగిన సాధారణ ఎన్నికల్లో యంపీగా బల్రామ్‌పూర్‌లో గెలుపొందారు. పార్లమెంట్‌లో తన వాగ్ధాటితో నెహ్రూ దృష్టిని ఆకర్షించారు. దీనదయాల్ ఉపాధ్యాయ మరణం తరువాత 1968లో జన సంఘ్ బాధ్యతలు చేపట్టారు. 1975-95 మధ్య జనతా, బీజేపి పార్టీల్లో కీలక పాత్రను నిర్వహించారు. 1962-67లో యూపీ, 1986-91లో యంపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైనారు. 1957-62, 1967-71, 1971-77, 1977-84, 1991-2009 వివిధ ఎన్నికల్లో లోకసభకు ఎన్నికైనారు. 1977-79లో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారు. 16 మే 1996 నుంచి 01 జూన్ 1996 వరకు తొలి దఫా, 1998 నుంచి 2004 వరకు రెండవ సారి దేశ ప్రధాన మంత్రిగా చెరగని ముద్రలు వేశారు. 1998లో పోక్రాన్ అణు పరీక్షలను నిర్వహించిన ప్రధాని అటల్ బిహారీ ధైర్యంతో దేశ శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేయగలిగారు. 2009 నుంచి మాట కోల్పోయిన వాజ్‌పాయ్ అనారోగ్యంతో 16 ఆగష్టు 2018న తుది శ్వాస విడిచి, ఢిల్లీలోని 'రాష్ట్రీయ స్మృతి స్థల్'లో శాశ్వతంగా నిద్రలోకి జారిపోయారు.

జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు:

అటల్ బిహార్ వాజ్‌పాయ్ బ్రహ్మచారిగా తన జీవితాన్ని దేశానికి అర్పించిన వాజ్‌పాయ్ నిస్వార్థ సేవలను గుర్తించిన ప్రభుత్వాలు 2015లో 'భారత రత్న', 1992లో 'పద్మ విభూషన్', 2016లో 'బంగ్లాదేశ్ లిబరేషన్ వార్ హానర్', 1999లో మెరాకో 'ఆర్డర్ ఆఫ్ విస్డమ్ అలైట్' పురస్కారాలు అందజేశాయి. 2018లో ఓట్‌లుక్ పత్రిక 'ది గ్రేటెస్ట్ ఇండియన్' ఆవార్డు, నయా రాయ్‌పూర్ పేరును 2018లో 'అటల్ నగర్'గా, 2018లో గంగోత్రి సమీపాన 4 పర్వత శిఖరాలకు అటల్ శిఖరాలుగా, కాన్పూర్ యూనివర్సిటీ డి. లిట్. గౌరవ పట్టా (1993), 'లోకమాన్య తిలక్' ఆవార్డు (1994), 'అత్యుత్తమ పార్లమెంటేరియన్' ఆవార్డు (1994), 'గోవింద వల్లబ్ పంత్' ఆవార్డు (1994), ప్రపంచంలోనే అతి పొడవైన రోహతక్ సొరంగానికి 'అటల్ బిహారీ టనెల్' పేరు పెట్టడం లాంటి పలు పురస్కారాలు, గౌరవాలు పొందారు. హిందీ భాష పట్ల అవ్యాజమైన ప్రేమ కలిగిన వాజ్‌పాయ్ 1961 నుంచి 2012 వరకు అనేక పుస్తక రచనలు (11), కవిత్వ సంపుటులు(7) వెలువరించారు.

భారతీయ పంచకట్టుతో నిత్య చిరు దరహాసాలను కురిపిస్తూ, నీతి నిజాయితీలకు నిలువెత్తు రూపంగా, సుపరిపాలనకు పర్యాయపదంగా నిలిచారు. అత్యంత ఆకర్షణగల వక్తగా, దేశ భక్తుడిగా, ప్రజాకర్షణ కలిగిన ఆదర్శ నాయకుడిగా, పరిపాలనాదక్షుడిగా, మహోన్నత రాజనీతిజ్ఞుడిగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, ప్రజల మనిషిగా, బడుగుల బంధువుగా, అంకిత భావం కలిగిన స్వయం సేవకుడిగా, అజాతశత్రువుగా, అందరి వాడిగా మన్ననలు పొందారు. సాహితీ వేత్తగా, ప్రశాంత వదనుడిగా, ప్రతిపక్షాలే ప్రస్తుతించగల విలక్షణ వ్యక్తిత్వం తోడైన అటల్ బిహారీ వాజ్‌పాయ్ జీవితం నేటి రాజకీయ నాయకులకు దారి దీపం కావాలి. భారత దేశ సాంఘీక, రాజకీయ, సాహిత్య చరిత్రలో అటల్ బిహారీ వాజ్‌పాయ్ శకం వేసిన చెరగని ముద్ర మనందరికీ ఆదర్శంగా నిలవాలి. వాజ్‌పాయ్ ఆశించిన 'వసుదైక కుటుంబకం' కలలు సాకారం కావాలని కోరుకుందాం. మన జన్మస్థలం మన జీవన గతిని నిర్ణయించలేదని, మనం చేసే కృషి మాత్రమే మన ఉన్నతికి దోహదపడుతుందని నమ్మిన అటల్ బిహారీ వాజ్‌పాయ్ తను చేపట్టిన పని మీద మాత్రమే దృష్టి కేంద్రీకరించి, తన పొరపాట్ల నుంచి గుణపాఠాలు నేర్చుకుంటూ, ఇరుగు పొరుగు అనవసర విమర్శలను పెడచెవిన పెట్టే వారు. శాంతియుత సహజీవనాన్ని కాంక్షిస్తూ, విజయం వరించే దాకా పట్టు వీడక పోరాడే సుగుణంతో అటల్ బిహారీ వాజ్‌పాయ్ ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగగలిగారు. ఒక అతి సాధారణ ఉపాధ్యాయుడి కుమారుడిగా జీవితాన్ని ప్రారంభించిన వాజ్‌పాయ్, అంచెలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధాని పదవి చేపట్టే అత్యున్నత స్థాయి వరకు ఎదగడం అసాధారణం, అభినందనీయం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు నీటి విడుదల కోసం ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేయాలి..!-అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సంగారెడ్డి, డిసెంబర్ 24(నేటినిజం ప్రతినిధి) బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, నారాయణఖేడ్, అందోల్ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి , చంటి క్రాంతి కిరణ్ ల ఆధ్వర్యంలో నీటిపారుదల, వ్యవసాయ శాఖ అధికారులతో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు మీటింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో యాసంగి లో భారీ, మీడియం మరియు చిన్న నీటి ట్యాంకుల పరిధిలో ఆయకట్టుకు నీటి విడుదల పై శాసన సభ్యులు పలు సూచనలు సలహాలు చేశారు.జిల్లాలోని సింగూర్ ప్రాజెక్టు కింద 40 వేల ఎకరాలు, నల్లవాగు ప్రాజెక్టు కింద 5,100 ఎకరాలు, 15 చెరువుల కింద 5,100 ఎకరాల ఆయకట్టుకు ఆన్ ఆఫ్ సిస్టం ద్వారా షెడ్యూల్ మేరకు ఆరుతడి పంటల సాగుకు మాత్రమే నీటిని విడుదల చేయాలని అడ్వైజరీ బోర్డు నిర్ణయించింది.

ప్రతి చెరువు కింద ఆయకట్టు రైతులతో నీటిపారుదల, వ్యవసాయ, రెవిన్యూ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ నెల 27 నుండి 30 వరకు తై బందీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా రైతులకు యాసంగి లో వరి పంట లేదని, భారత ఆహార సంస్థ కొనుగోలు చేయమని చెప్పినందున, ఇతర ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించాలన్నారు. చెరువులు, కాలువల కింద ప్రతిపాదించిన ఆయకట్టు లో వేసుకోవాల్సిన ఆరుతడి పంటల గురించి రైతులకు సూచించాలన్నారు. సంబంధిత విత్తనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆయా ఆరుతడి పంటల సాగుకు షెడ్యూల్ మేరకు ఆన్ ఆఫ్ సిస్టంలో నీటిని వదలాలని తెలిపారు.ఆయా ప్రాజెక్టులు, కాలువలు, చెరువుల కింద ఆయకట్టులో ఏ పంటలు వేశారు, ఏ పంటలు వేయబోతున్నారు అన్న వివరాలను వ్యవసాయ అధికారులు తెలుసుకుని తగిన సలహాలు సూచనలు ఇస్తూ రైతులు వరి వేసి నష్టపోకుండా చూడాలన్నారు. రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సహించడంలో వ్యవసాయ అధికారులు కీలక పాత్ర వహించాలన్నారు.నీటిని రెగ్యులేట్ చేయాలని, సింగూరు ,నల్లవాగు ఇతర ట్యాంక్ ల మరమ్మత్తులు, మేజర్ వర్క్స్ ఏవైనా ఉంటే ఆన్,ఆఫ్ సీజన్లోనే పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.వరి పంటకు నీళ్లు ఇవ్వలేమని, ఆరుతడి పంటలు వేసుకోవాలని, వాటికి మాత్రమే ఆన్ ఆఫ్ సిస్టం లో షెడ్యూల్ ప్రకారం నీటిని వదులుతామని రైతులకు తెలియజేయాలన్నారు. మన జిల్లాకు అవసరమైన కూరగాయలు, పప్పు ధాన్యాలు పండించేలా రైతులను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ ఈ మురళీధర్, ఈఈ లు మధుసూదన్ రెడ్డి, జై భీమ్, విజయ్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, డిప్యూటీ ఇ ఇలు, ఏ ఈ లు, వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, నారాయణఖేడ్ ఆర్ డి ఓ అంబ దాస్, తదితరులు పాల్గొన్నారు.

పర్ఫ్యూమ్ వ్యాపారి ఇంట్లో నోట్ల కట్టలు .. షాక్ అయిన ఐటీ అధికారులు

ఉత్తరప్రదేశ్ , డిసెంబర్ 24:పర్ఫ్యూమ్ వ్యాపారి ఇంటిపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. వ్యాపారి ఇంటినిండా నోట్ల కట్టలు కనిపించడంతో ఐటీ అధికారులే షాక్ కి గురయ్యారు. ఇప్పటి వరకు రూ.150కోట్లు బయటపడ్డాయి. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో చోటు చేసుకుంది. వ్యాపారి పీయూష్ జైన్ పై పన్ను ఎగవేత ఆరోపణలు రావడంతో ఐటీ అధికారులు దాడులు చేశారు. ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తుండగా ఇంట్లో అనుమానాస్పదంగా రెండు అల్మారాలు కనిపించాయి. వాటిని ఓపెన్ చేసి చూడగా ప్యాక్ చేసిన నోట్ల కట్టలు కన్పించాయి. దీంతో ఐటీ అధికారులు బ్యాంక్ అధికారులను పిలిపించారు. మూడు కౌంటింగ్ మిషన్లతో డబ్బులను లెక్కించడం ప్రారంభించారు. నిన్న సాయంత్రం నుంచి ఈ నోట్ల కట్టల లెక్కింపు కొనసాగుతుండగా.. శుక్రవారం ఉదయం వరకు రూ. 150 కోట్ల వరకు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

ఇంకా కౌంటింగ్ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. పీయూష్ కేవలం వ్యాపారం మాత్రమే కాకుండా సమాజ్‌వాదీ పార్టీ అనుచరుడిగా ఉన్నారు. ఆపార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్‌కు అత్యంత సన్నిహితుడు. ఇటీవల సమాజ్‌వాదీ పార్టీతో ప్రత్యేకంగా ఓ పర్ఫ్యూమ్ ను కూడా మార్కెట్లోకి విడుదల చేశారు పీయూష్. కాగా పర్ఫ్యూమ్ వ్యాపారి ఇంట్లో దొరికిన నోట్ల కట్టలకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుంది బీజేపీ. 'ఎస్పీ' అవినీతి వాసన ఇది అంటూ పోస్ట్ చేసిన ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్‌గా మారాయి. ఈ విషయం తెలుసుకున్న డీజీఐ(డైరెక్టరేట్ ఆఫ్ జీఎస్‌టీ ఇంటెలిజెన్స్) అధికారులు కూడా పీయూష్ ఇంటికి చేరుకున్నారు. దర్యాప్తులో పలు సంచలన విషయాలు వెలుగుచూశాయి. ఊహజనిత కంపెనీలతో నకిలీ బిల్లులను పీయూస్ సృష్టించారని, జీఎస్‌టీ పన్నులు ఎగ్గొట్టారని విచారణలో తేలింది. కాన్పూర్‌లోని ఇంటితో పాటు మహారాష్ట్ర, గుజరాత్‌లోని ఆయనకు సంబంధించిన పలు కార్యాలయాలు, గోడౌన్లలోనూ తనిఖీలు నిర్వహించారు అధికారులు. ఇందులో భాగంగా ఓ వేర్ హౌస్‌లో నకిలీ ఇన్‌వైజ్ లు ఉన్న నాలుగు ట్రక్కులను స్వాధీనం చేసుకున్నారు.

వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

అమరావతి, డిసెంబర్ 24:ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం మానవ జీవితంలో అంతర్భాగం కావాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. విపత్కర పరిస్థితుల కారణంగా సర్వం కోల్పోయిన వారికి ప్రతి ఒక్కరూ తమవంతు సాయం అందించాలన్నారు. తన విచక్షణాధికారాలతో రెడ్ క్రాస్ కు సమకూర్చిన రూ.25 లక్షల నిధులతో వరద బాధితుల సహాయార్థం సమకూర్చిన సామాగ్రితో సిద్ధం చేసిన లారీలకు గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వివిధ సందర్భాలలో రెడ్ క్రాస్ వాలంటీర్లు అందిస్తున్నసేవలు వెలకట్టలేనివన్నారు. కరోనా కష్టకాలం ఇంకా ముగియ లేదని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముఖముసుగు ధరించటం, చేతులు శుభ్రంగా ఉంచుకోవటం, సామాజిక దూరం పాటించటం తప్పనిసరని గవర్నర్ పేర్కొన్నారు.

తొలి విడతగా వెయ్యి కుటుంబాల కోసం సామాగ్రిని సిద్ధం చేయగా, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో వీటిని రెడ్ క్రాస్ నేతృత్వంలో పంపిణీ చేయనున్నారని రాజ్ భవన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా గవర్నర్ కు వివరించారు. ఒక్కో కుటుంబానికి పదికిలోల బియ్యం, ఒక్కొక్క కిలో కందిపప్పు, పెసరపప్పు, గోధుమపిండి, ఇడ్లీరవ్వ, పంచదార, ఉప్పు, చింతపండు, మిరపపొడి, దుప్పటి తదితర వస్తువులతో కూడిన కిట్ ను అందిస్తున్నామని రెడ్ క్రాస్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి గవర్నర్ దృష్టికి తీసుకు వచ్చారు. తన విచక్షణాధికారాలతో గవర్నర్ వరద బాధితుల సహాయార్థం రూ.25 లక్షలు కేటాయించటం చిన్న విషయం కాదని రెడ్ క్రాస్ కార్యదర్శి ఎకె ఫరీదా చెప్పారు.

ఇడుపులపాయిలో వైఎస్ కు జగన్ నివాళి

అమరావతి, డిసెంబర్ 24:ఏపీ సీఎం వైఎస్ జగన్ కడప జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ రోజు ఉదయం ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. తన తండ్రి, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించారు. సీఎం జగన్ వెంట మంత్రులు అంజాద్ భాషా, ఆదిమూలపు సురేష్, అప్పలరాజు ఉన్నారు.

కాగా, మూడు రోజుల పర్యటనలో భాగంగా సీఎం జగన్ శుక్రవారం పులివెందుల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం పులివెందులలోని జగనన్న హౌసింగ్ కాలనీకి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

సాయంత్రం పులివెందుల టీటీడీ కల్యాణ మండపం ఎదురుగా ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డును ప్రారంభిస్తారు. అనంతరం పులివెందులలోని నూతన మోడల్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.15గంటలకు అంబకపల్లె రోడ్డులోని రాణితోపు పార్కు ఎదురుగా ఉన్న ఆంధ్ర ఆక్వా హబ్‌ను ప్రారంభించనున్నారు.

స్వదేశీ వైమానిక లక్ష్యం 'అభ్యస్' ఫ్లైట్-టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించిన డీఆర్‌డిఓ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:డీఆర్‌డిఓ ఈ రోజు ఇంటిగ్రేటెడ్ నుండి దేశీయంగా అభివృద్ధి చెందిన హై-స్పీడ్ ఎక్స్‌పెండబుల్ ఏరియల్ టార్గెట్ (హెచ్ఈఏటి) అభ్యాస్ విమాన పరీక్షను విజయవంతంగా నిర్వహించింది.

ఒడిశా తీరంలోని చాందీపూర్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్). ఫ్లైట్ ట్రయల్ సమయంలో అధిక శక్తితో చాలా తక్కువ ఎత్తులో హై సబ్‌సోనిక్ స్పీడ్ ప్రదర్శించబడింది. ప్రయోగ సమయంలో రెండు బూస్టర్‌లు ప్రారంభ త్వరణాన్ని అందించాయి. మరియు ఎక్కువ సేపు అధిక సబ్‌సోనిక్ వేగాన్ని కొనసాగించడానికి చిన్న టర్బో జెట్ ఇంజన్ ఉపయోగించబడుతుంది. మరియు బెంగళూరు ఆధారిత పరిశ్రమ భాగస్వామి రూపొందించిన స్వదేశీ డేటా లింక్ విమానంలో విజయవంతంగా ఎగురవేయబడింది.

మొత్తం ఫ్లైట్ వ్యవధిలో సిస్టమ్ యొక్క పనితీరు వివిధ శ్రేణి సాధనాల ద్వారా సంగ్రహించబడిన డేటా నుండి నిర్ధారించబడింది.

ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఏడీఈ), బెంగళూరు ఆధారిత డీఆర్‌డీఓ లాబొరేటరీతో పాటు ఇతర డీఆర్‌డిఓ ప్రయోగశాలలు భారత సాయుధ దళాల వైమానిక లక్ష్యాల అవసరాలను తీర్చడానికి ఈ స్వదేశీ మానవరహిత వైమానిక లక్ష్య వ్యవస్థను అభివృద్ధి చేశాయి. విమానం గ్రౌండ్ బేస్డ్ కంట్రోలర్ మరియు స్వదేశీంగా అభివృద్ధి చేయబడిన ఎంఈఎంఎస్ ఆధారిత ఇనర్షియల్ నావిగేషన్ సిస్టమ్‌తో పాటు ఫ్లైట్ కంట్రోల్ కంప్యూటర్‌తో నియంత్రించబడుతుంది. ఇది ముందుగా నిర్ణయించిన లక్ష్యాన్ని పూర్తిగా స్వయంప్రతిపత్తి మోడ్‌లో అనుసరించడానికి సహాయపడుతుంది.

రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ..విజయవంతమైన ఈ పరీక్ష శాస్త్రవేత్తలు మరియు పరిశ్రమల మధ్య సమన్వయానికి నిదర్శనమని చెప్పారు.

సెక్రటరీ డిడి ఆర్ అండ్ డి మరియు డీఆర్‌డీఓ ఛైర్మన్ విజయవంతమైన అభివృద్ధి ప్రయత్నాల కోసం ప్రయోగశాల శాస్త్రవేత్తలు, వారి బృందం సభ్యులు మరియు అనుబంధ పరిశ్రమ భాగస్వాములను అభినందించారు.

ఇండియన్ ఆర్మీ ఇన్-హౌస్ మెసేజింగ్ సొల్యూషన్‌ను ప్రారంభించింది

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:ఇండియన్ ఆర్మీ ఈ రోజు ఏఎస్ఐజిఎంఓ (ఆర్మీ సెక్యూర్ ఇండిజీనియస్ మెసేజింగ్ అప్లికేషన్) పేరుతో సమకాలీన సందేశ అప్లికేషన్‌ను ప్రారంభించింది. ఇది కొత్త తరం, అత్యాధునిక, వెబ్ ఆధారిత అప్లికేషన్య ఇది పూర్తిగా అంతర్గతంగానే సైన్యానికి చెందిన కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్ అధికారుల బృందం అభివృద్ధి చేసింది.

గత 15 సంవత్సరాలుగా వినియోగంలో ఉన్న ఆర్మీ వైడ్ ఏరియా నెట్‌వర్క్ (ఏడబ్లుఏఎన్) మెసేజింగ్ అప్లికేషన్‌కు బదులుగా ఈ అప్లికేషన్ ఆర్మీ అంతర్గత నెట్‌వర్క్‌లో అమలు చేయబడుతోంది. అప్లికేషన్ ఆర్మీ యాజమాన్యంలోని హార్డ్‌వేర్‌పై ఫీల్డ్ చేయబడింది మరియు భవిష్యత్ అప్‌గ్రేడ్‌లతో జీవితకాల మద్దతును అందిస్తుంది. టెక్స్ట్ మెసేజింగ్ అప్లికేషన్ అన్ని భవిష్యత్ వినియోగదారు అవసరాలను తీరుస్తుంది మరియు మెరుగైన వినియోగదారు అనుభవాన్ని కలిగి ఉంటుంది. ఇది బహుళ స్థాయి భద్రత, సందేశ ప్రాధాన్యత మరియు ట్రాకింగ్, డైనమిక్ గ్లోబల్ అడ్రస్ బుక్ మరియు ఆర్మీ అవసరాలను తీర్చడానికి వివిధ ఎంపికలతో సహా అనేక రకాల సమకాలీన లక్షణాలను కలిగి ఉంది.

భవిష్యత్ అవసరాలను తీర్చగల ఈ మెసేజింగ్ అప్లికేషన్ సైన్యానికి చెందిన నిజ సమయ డేటా బదిలీ మరియు సందేశ అవసరాలను తీరుస్తుంది, ప్రత్యేకించి ప్రస్తుత భౌగోళిక రాజకీయ భద్రతా వాతావరణం నేపథ్యంలో మరియు భారత ప్రభుత్వం యొక్క మేక్ ఇన్ ఇండియా చొరవకు అనుగుణంగా ఉంటుంది.

భారత సైన్యం ఆటోమేషన్‌ను ప్రధానంగా అవలంభిస్తోంది. ముఖ్యంగా కొవిడ్-19 వ్యాప్తి తర్వాత మరియు పేపర్‌లెస్ పనితీరు వైపు గణనీయమైన చర్యలు తీసుకుంటోంది. అసిగ్మా ఈ ప్రయత్నాలకు మరింత ప్రోత్సహిస్తుంది మరియు ఆర్మీ తన క్యాప్టివ్ పాన్ ఆర్మీ నెట్‌వర్క్‌లో ఇప్పటికే ఉపయోగిస్తున్న ఇతర అప్లికేషన్‌ల హోస్ట్‌కి జోడిస్తుంది.

ప్రభుత్వానికి పద్దెనిమిదవ డివిడెండ్ చెల్లించిన మినీరత్న-ఎఏ కంపెనీ ఎఫ్‌సీఐ ఆరావళి జిప్సమ్ & మైన్స్ ఇండియా లిమిటెడ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:రసాయనాలు ఎరువుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎఫ్‌సీఐ ఆరావళి జిప్సమ్ ఎ మినరల్స్ ఇండియా లిమిటెడ్, చైర్మన్ ఎ మేనేజింగ్ డైరెక్టర్ బ్రిగేడియర్ అమర్ సింగ్ రాథోడ్.. కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవ్యకు రూ.2,60,00,000/- (పన్నెండు కోట్ల అరవై లక్షల) విలువైన డివిడెండ్ చెక్కును అందించారు. ఎరువుల శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ చతుర్వేది సమక్షంలో చైర్మన్ ఎ మేనేజింగ్ డైరెక్టర్ ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ సాధించిన ఫలితాలు, వృద్ధిని మంత్రి అభినందించారు. ఈ కంపెనీ మరింతగా అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వానికి అధిక డివిడెండ్‌లను అందజేస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కంపెనీ వివిధ రకాల

ప్రణాళికలతో ముందుకు సాగుతోందని, పొటాష్ మరియు రాక్ ఫాస్ఫేట్ వంటి ఎరువుల ఖనిజాలతో మైనింగ్‌లోకి ప్రవేశించే ప్రణాళికలలో ఉందని సీఎండీ ఈ సందర్భంగా తెలియజేశారు. దీనికి తోడు సమీప భవిష్యత్తులో బయో మరియు కెమికల్ ఎరువుల ఉత్పత్తి రంగంలోకి కూడా కంపేనీ ప్రవేశించాలని యోచిస్తోందని వివరించారు. జోధ్‌పూర్ మైనింగ్ ఆర్గనైజేషన్ (మెస్సర్స్ ఎఫ్‌సీఐఎల్ యొక్క ఈ యూనిట్) నుండి విడదీసిన తర్వాత 14.02.2003న ఎఫ్‌సీఐ ఆరావళి జిప్సమ్ ఎ మినరల్స్ ఇండియా లిమిటెడ్ (ఎఫ్ఏజీఎంఐఎల్) విలీనం చేయబడింది. ఈ కంపెనీ తన కొత్త వ్యాపారాన్ని 01.04.2003 నుంచి రూ. 10 కోట్ల అధీకృత మూలధనంతో ప్రారంభించబడింది. గడిచిన రూ. 18 సంవత్సరాల స్వల్ప వ్యవధిలో ఈ సంస్థ భారత ప్రభుత్వానికి రూ. 113.94 డివిడెండ్‌ను చెల్లించింది.

ఆహ్వానం

శర్మ సీహెచ్ కథల సంపుటి

కాలం చెప్పిన కథలు

గ్రంథావిష్కరణ సభ

తేదీ : 29-12-2021 బుధవారం, సాయంత్రం 6 గంటలకు

వేదిక : ప్రెస్‌క్లబ్, గాంధీనగర్, విజయవాడ - 520 003.

సభాధ్యక్షులు : డా॥ జి.వి. పూర్ణచందు, ప్రముఖ సాహితీవేత్త

గ్రంథావిష్కరణ : డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

అధ్యక్షులు : ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం

ఆత్మీయ అతిథులు :

అంబటి ఆంజనే

కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్‌తో ఆర్‌ఈసీ ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం మంజూరు చేసిన ఆమోదం మేరకు భారత - జర్మనీ ద్వైపాక్షిక భాగస్వామ్యం కింద 169.5 మిలియన్ల డాలర్ల ఓడీఏ టర్మ్ లోన్‌ను పొందడం కోసం.. కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్‌తో ఆర్‌ఈసీ లిమిటెడ్ సంస్థ ఒక ఒప్పందం కుదుర్చుకుంది. భారతదేశం తీసుకొనే ఓడీఏలోన్ ద్వారా వచ్చే ఆదాయాలు పోటీ వడ్డీ రేట్లలో భారతదేశంలో వినూత్నమైన సోలార్ పీవీ టెక్నాలజీ ఆధారితమైన ప్రాజెక్ట్‌ల అవసరాలకు పాక్షిక ఫైనాన్సింగ్ కోసం ఉపయోగించబడతాయి. ఇది విద్యుత్ రంగంలోని సంస్థల ఫైనాన్సింగ్ కోసం ఆర్‌ఈసీ లిమిటెడ్, కేఎఫ్‌డబ్ల్యూ మధ్య సంతకం చేయబడిన ఐదో రుణ తోడ్పాటు ఒప్పందం.పునరుత్పాదక ఇంధన ప్రాజెక్ట్‌ల ఆర్థిక సాయానికి సంబంధించిన మూడో క్రెడిట్ లైన్. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఆర్‌ఈసీ తన విధానాలను నిరంతరం పునర్నిర్మిస్తోంది. రెన్యూవబుల్ ఎనర్జీ విభాగంలో ప్రైవేట్ మరియు పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్‌లను పెంచడం మరియు సమర్థవంతమైన మార్గాలను రూపొందించే ఆర్థిక పరిష్కారాలు, వ్యవస్థలను ఆర్‌ఈసీ అభివృద్ధి చేస్తుంది. దీనికి నిదర్శనంగా ఆర్‌ఈసీ కార్పొరేషన్ నిధులు సమకూరుస్తున్న అన్ని విభాగాలలో పునరుత్పాదక ఇంధన రంగానికి ఆర్‌ఈసీ అతి త

గంటలో 4.60లక్షల టిక్కెట్లు కొనుగోలు-టీటీడీ రికార్డ్

అమరావతి, డిసెంబర్ 24:తిరుమల శ్రీవారి ప్రత్యేక దర్శనం టికెట్ల అమ్మకాలు రికార్డు నెలకొల్పాయి. వచ్చే ఏడాది జనవరి నెలకు సంబంధించి శ్రీవారి ప్రత్యేక దర్శనం టికెట్లను టీటీడీ ఆన్ లైన్ లో రిలీజ్ చేసింది. జనవరి నెల మొత్తానికి 4.60లక్షల టిక్కెట్లని ఆన్ లైన్ లో విడుదల చేసింది టీటీడీ. కాగా కేవలం 60నిమిషాల్లో భక్తులు ఈ టికెట్లను కొనుగోలు చేయడం విశేషం. జనవరికి సంబంధించి వసతి బుకింగ్స్ ను ఈ నెల 27వ తేదీ ఉదయం 9 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. కాగా జనవరి నెలకు సంబంధించి సర్వదర్శనం టికెట్లను ఇంకా విడుదల చేయాల్సి ఉంది.

దేశంలో మొట్టమొదటి ఐవీఎఫ్ లేగ దూడను ఉత్పత్తి చేసిన ఐవీఎఫ్ కేంద్రాన్ని సందర్శించిన శ్రీ పరుషోత్తం రూపాలా

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:కేంద్ర మత్స్య , పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పరుఖోత్తమ్ రూపాలా ఈరోజు జేకే ట్రస్ట్ బోవెజెజిక్స్ పూణేని సందర్శించారు. ఈ ఐవీఎఫ్ కేంద్రం దేశంలోనే మొట్టమొదటి ఐవీఎఫ్ పద్ధతిలో లేగ దూడను ఉత్పత్తి చేసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "డాక్టర్ విజయపత్ సింఘానియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీస్ ఇన్ లైవ్‌స్టాక్‌లో సాహివాల్ జాతి ఆవు నుండి ఓసైట్‌లను వెలికితీసే ప్రక్రియను ప్రత్యక్షంగా చూసే అవకాశం నాకు లభించిందని అన్నారు.

ఈ సందర్భంగా శ్రీ రూపాలా అభినందనలు తెలిపారు. 100 మరియు 125 దూడలను ఉత్పత్తి చేసిన "సమాధి" మరియు "గౌరీ" సాహివాల్ తల్లి ఆవులను బ్రీడింగ్ కోసం ఐవీఎఫ్ పద్ధతిలో కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వీటిని కలపడం వల్ల ఉత్పత్తి అయిన ఒక్కో దూడను రూ. 1 లక్ష వరకు విక్రయించినట్టుగా తెలిపారు. ఈ రెండు తల్లి ఆవుల వలన జేకే బోవాజెనిక్స్ ఒక సంవత్సరంలో సుమారు రూ. కోటి ఆదాయాన్ని లభించినట్టుగా తనకు తెలియజేయడమైందని అన్నారు. ఐవీఎఫ్ సాంకేతికత ద్వారా దూడల ఉత్పత్తి, స్థిరమైన నమూనా మరియు ఆదాయ ఉత్పత్తి విధానంలో ఎంతో అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. జేకే బోవా జెనిక్స్ అనేది జేకే ట్రస్ట్ యొక్క చొరవ. ఎంపిక చేసిన దేశీయ పశువుల జాతులపై దృష్టి సారించి జన్యుపరంగా ఉన్నతమైన ఆవులు మరియు గేదె ల సంఖ్యను పెంచేందుకు ట్రస్ట్ ఐవీఎఫ్ మరియు ఈటీ టెక్నాలజీలను ప్రవేశపెట్టింది.

పాల ఉత్పత్తిదారుల సహకార సంఘానికి చెందిన ప్లాంటు కోసం బయోగ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంటుకు శంకుస్థాపన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:వారణాసి డెయిరీ ప్లాంటు లోని బయో గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు సుమారు రోజుకు / 4000 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల బయోగ్యాస్ ప్లాంటు లో బయోగ్యాస్ ను ఉత్పత్తి చేయడానికి సుమారు 100 మెట్రిక్ టన్నులు వినియోగిస్తుంది. డైరీ ప్లాంటు విద్యుత్తు అవసరాలను తీర్చగల విద్యుత్తు మరియు ఉష్ణ శక్తిని ఉత్పత్తి చేయడానికి బయోగ్యాస్ ను ఉపయోగించడం జరుగుతుంది.

వారణాసి డెయిరీ ప్లాంటు చుట్టుపక్కల, 10 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 194 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో దాదాపు 68,600 పాడి పశువులు (పశుగణన ప్రకారం) ఉన్నాయి. ఈ పశువుల నుండి (సగటున సుమారు 11 కిలోలు చొప్పున) సుమారు రోజుకు 779 టన్నుల పేడ లభిస్తుంది. ఈ గ్రామాల్లోని 18 గ్రామాల నుంచి నమూనాలు సేకరించి 1519 మంది రైతులను సర్వే చేయడం జరిగింది. సాధారణంగా పేడను అమ్ముకోగలిగిన రైతులకు కిలోగ్రాము కు 25 పైసల చొప్పున చెల్లిస్తున్నారు. సర్వేలో పాల్గొన్న దాదాపు 37 శాతం మంది రైతులు పేడను సాధారణ పద్ధతి లో విక్రయించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ నిష్పత్తిలో రోజుకు 300 టన్నులు చొప్పున ప్లాంటు చుట్టుపక్కల 10 కి.మీ. వ్యాసార్థంలో పేడ అందుబాటులో ఉండాలి. వారణాసి డెయిరీలోని బయోగ్యాస్ ప్లాంటు కు రోజుకు 100 టన్నులు మాత్రమే అవసరం కాగా, ఇది దాదాపు 2000 మంది (రోజుకు 2-3 పశువుల నుండి 25 కిలోల వరకు సరఫరా చేసే) రైతులు మరియు సమీపంలోని కొన్ని గోశాలల ద్వారా పొందే అవకాశం ఉంది.

ఆనంద్ లోని, జకరియా పురా ఎరువుల ఉత్పత్తి ప్రాజెక్టులో, పేడ విక్రయానికి రైతులకు చెల్లించే ప్రభావవంతమైన ధర కిలోకు ఒక రూపాయి 50 పైసల నుండి రెండు రూపాయల వరకు ఉంటుంది. బయో సి.ఎన్.జి. కోసం పేడ సేకరణకు బనాస్ డెయిరీ కిలోకి ఒక రూపాయి చొప్పున ధర చెల్లిస్తోంది.

డెయిరీ ప్లాంటు కు అవసరమైన విద్యుత్తును ఆవు పేడతో ఉత్పత్తి చేసే మొదటి ప్రాజెక్ట్ ఇది. వారణాసి రైతులు పాలతో మాత్రమే కాకుండా నాణ్యత ప్రకారం పేడ విక్రయం ద్వారా కూడా ఒక్కొక్క కిలో కి రూపాయి 50 పైసల నుండి రెండు రూపాయల వరకు అదనంగా ఆదాయాన్ని సంపాదించ గలుగుతారు. పేడ విక్రయించే సమయంలో రైతులకు కిలో ఒక్కింటికి ఒక రూపాయి చొప్పున ఇస్తారు. ఆ తర్వాత సెంట్రీయ ఎరువులు కొనుగోలు చేసే సమయంలో వారికి సబ్సిడీగా బకాయిలు బదిలీ చేయడం జరుగుతుంది. దాదాపు 19 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే ఈ ప్రాజెక్టు వినియోగంలోకి వస్తే, లీటరు పాలకు సుమారు 40 పైసల మేర ఖర్చులో నికర ఆదా అవుతుంది. తద్వారా, సుమారు ఆరేళ్లలో పెట్టిన పెట్టుబడి తిరిగి పొందే అవకాశం ఉంది.

గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల కార్యదర్శి అధ్యక్షతన జరిగిన పీఎంఎవై (యూ) కింద సిఎస్ఎంసి 57 వ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద ఏర్పాటైన సెంట్రల్ శాంక్షనింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ (సిఎస్ఎంసి) 57వ సమావేశం కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల కార్యదర్శి శ్రీ దుర్గా శంకర్ మిశ్రా అధ్యక్షతన 2001 డిసెంబర్ 23న న్యూఢిల్లీలో జరిగింది. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పుదుచ్చేరి మరియు ఉత్తరాఖండ్‌ల రాష్ట్రాలలో పీఎంఎవై (యూ) కింద నిర్మించ తలపెట్టిన 1.07 లక్షల ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్ట్ ప్రతిపాదనలకు సమావేశం ఆమోదం తెలిపింది. ఇతర రాష్ట్రాల్లో పీఎంఎవై (యూ) కింద చేపట్టిన ప్రాజెక్టుల ప్రగతిని కూడా శ్రీ మిశ్రా సమీక్షించారు.

రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు మంజూరు అయిన, నిర్మాణంలో ఉన్న గృహాలకు సంబంధించిన వివిధ అంశాలను శ్రీ సమీక్షించారు. గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆయన రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశించారు. నిర్మాణం ప్రారంభించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. నిర్మాణం ప్రారంభించిన 100% పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరాల వారీగా గృహాలకు ఉన్న డిమాండ్ ను తెలియజేయాలని ఆయన రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించారు.

ఎల్ హెచ్ పి ప్రాజెక్టులను అమలు చేస్తున్న రాష్ట్రాలు దేశ పరిస్థితులకు అనుగుణంగా గృహ నిర్మాణం జరిగేలా చూసేందుకు ఎల్ హెచ్ పి సాంకేతిక అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల కార్యదర్శి సూచించారు. ఈ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించి, సాంకేతిక వినియోగం పెరిగేలా చూసేందుకు విద్యార్థులు, నిపుణులు, ఇతరులు టెక్నోగ్రాహిలుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని రాష్ట్ర అధికారులను ఆయన ఆదేశించారు. ఎల్ హెచ్ పి ప్రాజెక్టులు అమలు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, అధ్యయనం నిర్వహించాలని ఆయన రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించారు. టెక్నోగ్రాహి విధానంలో ఇంజనీర్లు, అర్బన్ ప్లానర్లకు శిక్షణ ఇవ్వాలని అన్నారు.

మిషన్ కింద ఇంతవరకు 1.14 కోట్ల గృహాలు మంజూరు అయ్యాయి. వీటిలో దాదాపు 91 లక్షల గృహాల నిర్మాణం పూర్తయింది. 53 లక్షలకు పైగా పూర్తి చేసిన గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మిషన్ కింద మొత్తం పెట్టుబడి 7.52 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో మిషన్ ప్రారంభమయ్యింది. దీనిలో కేంద్ర సహాయం 1.85 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. దీనిలో 1.14 లక్షల కోట్ల రూపాయల కేంద్ర సహాయం ఇప్పటికే విడుదల చేయబడింది.

నాగాలాండ్‌లోని దిమాపూర్, జమ్మూలోని కోట్ భల్వాల్‌లో డెమాన్‌స్ట్రేషన్ హౌసింగ్ ప్రాజెక్ట్‌ల (డిహెచ్‌పి) నిర్మాణానికి సిఎస్ఎంసి సమావేశం ఆమోదం తెలిపింది. పీఎంఎవై టెక్నాలజీ సబ్-మిషన్ లో భాగంగా కొత్త/ప్రత్యామ్నాయ సాంకేతికతను ఉపయోగించి రెండు ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుంది. క్షేత్ర స్థాయి లో సాంకేతిక అంశాలను అమలు చేయడానికి, గృహ నిర్మాణ రంగంలో అభ్యాసకులు మరియు విద్యార్థులకు శిక్షణ అందించడానికి . డిహెచ్‌పి ప్రాజెక్టులు సహకరిస్తాయి. దేశంలో ఇంతవరకు ఆరు డిహెచ్‌పిలు పూర్తయ్యాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో మరో నాలుగు డిహెచ్‌పి ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశల్లో ఉంది.

దిమాపూర్ డిహెచ్‌పి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌గా ఉపయోగించబడుతుంది, కోట్ భవాల్ డిహెచ్‌పి ఆన్ని మౌలిక సదుపాయాలూ, సౌకర్యాలతో అద్దె ప్రాతిపదికన స్పోర్ట్స్ హాస్టల్‌గా అందుబాటులోకి వస్తుంది.

ఆశా -ఇండియా కింద ఇంక్యుబేషన్ సహకారం కోసం తక్కువ ఖర్చుతో వెదురుతో హౌసింగ్ ప్రాజెక్ట్ నిర్మాణం ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రతిపాదనను సిఎస్ఎంసి ఆమోదించింది.సమావేశంలో స్వదేశీ నిర్మాణ సామాగ్రి, నిర్మాణ పద్ధతులపై రూపొందించిన సంకలనాన్ని కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల కార్యదర్శి విడుదల చేశారు. లక్నోలో 2021 అక్టోబర్ అయిదవ తేదీ నుంచి ఏడో తేదీ వరకు జరిగిన ఇండియన్ హౌసింగ్ టెక్నాలజీ మేళాలో ప్రదర్శించిన 84 సాంకేతికతలకు సంబంధించిన వివరాలతో దీన్ని రూపొందించారు. సాంకేతిక అంశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడానికి ఈ సంకలనం ఉపకరిస్తుంది. భవిష్యత్తులో చేపట్టే గృహ నిర్మాణ ప్రాజెక్టులలో నిర్మాణ సామాగ్రి , సాంకేతికతలను ఎంపిక చేసుకోవడానికి అమలు చేయడానికి ఈ సంకలనం విధాన నిర్ణేతలు, పబ్లిక్/ప్రైవేట్ నిర్మాణ ఏజెన్సీలు, సంబంధిత వర్గాలకు సహాయ పడుతుంది. ఈ సంకలనాన్ని నిర్మాణ సంస్థలు, ఇంజినీర్లు, ఆర్కిటెక్టులతో పంచుకోవాలని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు శ్రీ మిశ్రా సూచించారు. గృహ నిర్మాణ రంగంలో ప్రగతిని సాధించడానికి ఈ చర్య దోహదపడుతుందని ఆయన అన్నారు. సమావేశంలో చెన్నై (తమిళనాడు), ఇండోర్ (మధ్యప్రదేశ్), రాంచి (జార్ఖండ్), అగర్తలా (త్రిపుర), లక్నో (ఉత్తర ప్రదేశ్) లలో చేపట్టిన ఎల్ హెచ్ పి ప్రాజెక్టుల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. నిర్ణీత కాల వ్యవధిలో నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల కార్యదర్శి ఆదేశించారు.

గురుద్వారా లఖ్ పత్ సాహిబ్ లలో గురు నానక్ దేవ్ జీ యొక్క గురు పురబ్ ఉత్సవాలను ఉద్దేశించి నేడు ప్రసంగించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:గురు నానక్ దేవ్ జీ యొక్క గురు పర్వ్ ఉత్సవాల సందర్భం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గుజరాత్ లోని కచ్చ్ లో గల గురుద్వారా లఖ్ పత్ సాహిబ్ లో 2021వ సంవత్సరం డిసెంబర్ 25వ తేదీ న మధ్యాహ్నం పూట సుమారు 12 గంటల 30 నిమిషాల వేళ కు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రసంగించనున్నారు.

ప్రతి సంవత్సరం లో డిసెంబర్ 23 నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు గురు నానక్ దేవ్ జీ యొక్క గురు పర్వ్ ను గుజరాత్ లోని 'సిక్కు సంగత్' గురుద్వార్ లఖ్ పత్ సాహిబ్ లో నిర్వహిస్తూ వస్తున్నది. గురు నానక్ దేవ్ జీ తన యాత్ర ల సందర్భం లో లఖ్ పత్ లో బస చేశారు. ఆయన ధరించినటువంటి చెక్క తో చేసిన పాదరక్షలను, ఒక పల్లకీ ని, ఇంకా ఆయన చేతి రాత గ్రంథాలను, గురుముఖీ భాష లో రాసిన రచనలు సహా ఆయన కు చెందిన కొన్ని వస్తువుల ను గురుద్వారా లఖ్ పత్ సాహిబ్ లో పదిల పరచడం జరిగింది.

ఈ గురుద్వారా 2001వ సంవత్సరం లో సంభవించిన భూకంపం వేళ దెబ్బతిన్నది. అప్పట్లో గుజరాత్ ముఖ్యమంత్రి గా పని చేసిన శ్రీ నరేంద్ర మోదీ దీనికి వెనువెంటనే తగిన మరమ్మతు పనుల ను జరిపించడానికి చొరవ తీసుకొన్నారు.

ఇది సిఖ్ఖు పంథ్ పట్ల ప్రధాన మంత్రి కి ఉన్నటువంటి ప్రగాఢమైన భక్తి శ్రద్ధల ను చాటి చెప్పడమే కాక మరెన్నో ఇటీవలి ప్రయాసల లో సైతం ఆయనకు గల ఈ భక్తి శ్రద్ధల ను ప్రతిబింబించింది. ఆ ప్రయాసల లో గురు నానక్ దేవ్ జీ యొక్క 550వ ప్రకాశ్ పురబ్, గురు గోబింద్ సింహ్ జీ యొక్క 350వ ప్రకాశ్ పురబ్, గురు తేగ్ బహాదుర్ జీ యొక్క 400వ ప్రకాశ్ పురబ్ ఉత్సవాలు భాగం గా ఉన్నాయి.

ఘనంగా ఐదవ సిద్ధ దినోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు అయిదవ సిద్ధ వైద్య దినోత్సవం ఘనంగా జరిగింది. భారత వైద్య విధానాల్లో సిద్ధ వైద్యం అతి పురాతన వైద్య విధానం గా గుర్తింపు పొందింది. భారత ఉపఖండంలో ఉద్భవించి క్రోడీకరించబడిన పురాతన వైద్య సంప్రదాయాలలో సిద్ధ వైద్య విధానం ఒకటి.ఈ విధానంలో ప్రాథమికంగా పంచభూతాలు, రుచి, వాతం, పిత్తం, కఫం ఆధారంగా వైద్యం అందించడం జరుగుతుంది. ఆయుష్ వైద్య విధానాల్లో సిద్ధ వైద్య విధానాన్ని గుర్తించిన ప్రభుత్వం దీనికి మరింత ప్రాచుర్యం కల్పించడానికి చర్యలు అమలు చేస్తున్నది. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సేవల ద్వారా ఎక్కువ మంది ప్రజలు సిద్ధ వైద్య సేవలు పొందుతున్నారు.

ప్రతి సంవత్సరం మార్గశిర మాసంలోని ఆయిల్యం నక్షత్రంలో వచ్చే అగతియార్ జన్మదినోత్సవం రోజున ఆయుష్ మంత్రిత్వ శాఖ సిద్ధ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం "సాంక్రమిక వ్యాధుల కోసం సిద్ధ ఔషధం ఉపయోగాలు " అనే అంశానికి ప్రాధాన్యత ఇస్తూ ఐదవ సిద్ధ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని తమిళనాడు ప్రభుత్వం, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిద్ధ మరియు డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ సిద్ధ సంయుక్తంగా నిర్వహించాయి. ప్రధాన కార్యక్రమానికి ముందు గత రెండు నెలలుగా ప్రధాన సంస్థల ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు, సిద్ధ డాక్టర్లు, సిద్ధ వైద్య కళాశాలలకు చెందిన సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధ దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర ఆయుష్, ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజ్‌పరా మహేంద్రభాయ్, తమిళనాడు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మా సుబ్రమణియన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ సర్బానంద సోనోవాల్ పురాతన భారత వైద్య విధానాలకు పూర్వ వైభవం సిద్ధిస్తుందన్న ధీమాను వ్యక్తం చేశారు. వ్యాధులను తగ్గించడానికి, ప్రజల ఆరోగ్య సంరక్షణకు భారతీయ వైద్య విధానాలు సహకరిస్తాయని అన్నారు. సిద్ధ దినోత్సవ నిర్వహణతో ప్రజల్లో ఈ వైద్య విధానంపై విశ్వాసం పెంచుతుందని ఆయన అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన సీసీఆర్ఎస్, ఎన్ఐఎస్, డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ మరియు హోమియోపతి,విద్యా సంస్థలు, స్వచ్ఛంధ సేవా సంస్థలను మంత్రి అభినందించారు. కోవిడ్ సమయంలో వారు అందించిన సేవలను మంత్రి కొనియాడారు.

ప్రజల రోగ నిరోధక శక్తిని పెంచాలన్న లక్ష్యంతో ఆయుష్ మంత్రిత్వ శాఖ వివిధ సంస్థల ద్వారా వ్యాధి నివారణ మందులను ప్రజలకు ఉచితంగా అందించిందని శ్రీ సోనోవాల్ తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ వైద్య కళాశాలలతో కలిసి సీసీఆర్ఎస్, ఎన్ఐఎస్ మూడు ఆర్ సి టీఎస్, రెండు పరిశీలనలతో సహా 10 అధ్యయనాలను నిర్వహించాయని ఆయన అన్నారు. అధ్యయన ఫలితాలు ప్రముఖ జర్నల్ లలో ప్రచురితమయ్యాయని తెలిపారు. కోవిడ్ మహమ్మారి సమయంలో కోవిడ్-19 కి సంబంధించిన రెండు పేటెంట్ల కోసం సీసీఆర్ఎస్ దరఖాస్తు చేసిందని మంత్రి వివరించారు. సిద్ధ వైద్య విధానానికి గుర్తింపు, ప్రాచుర్యం కల్పించేందుకు డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ మరియు హోమియోపతి, తమిళనాడు ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యల పట్ల శ్రీ సోనోవాల్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1079 సిద్ధ యూనిట్ల ద్వారా ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నారని ఆయన చెప్పారు.

సమావేశంలో ప్రసంగించిన కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజ్‌పరా మహేంద్రభాయ్ ఆధ్యాత్మిక, మానసిక మరియు శారీరక శ్రేయస్సు అంశాలకు సిద్ధ వైద్య విధానం ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ రూపొందించిన ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధ వైద్యం అమలు జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రజారోగ్య విధానాలతో ఆయుష్ వ్యవస్థను అనుసంధానం ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని అన్నారు.

ప్రత్యేక కార్యదర్శి శ్రీ ప్రమోద్ కుమార్ పాఠక్ మాట్లాడుతూ ఐసీఎంఆర్, డీబీటీ, సీఎస్ఐఆర్, ఎయిమ్స్, ఆయుష్ సంస్థల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు సభ్యులుగా ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. టాస్క్ ఫోర్స్ చేసిన సిఫార్సులకు అనుగుణంగా కోవిడ్-19 నిరోధక ఔషదాలపై అధ్యయనాలను ఈ బృందాలు చేపట్టాయని ఆయన వివరించారు. 2015-20 ల మధ్య అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించేందుకు సిద్ధ మెడికల్ కాలేజీ తో సహా 184 సంస్థలకు అనుమతి ఇచ్చామని ఆయన తెలిపారు. దీనితో అదనంగా 16824 అండర్ గ్రాడ్యుయేట్ సీట్లు మరియు 2258 పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. సిద్ధ వైద్య విధానానికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు లభించేలా చూసేందుకు సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ సిద్ధ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సిద్ధ కృషి చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఆయుర్వేద సలహాదారు డాక్టర్ మనోజ్ నేసరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తమిళనాడు ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ జె. రాధాకృష్ణన్, డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ ద హోమియోపతి, తమిళనాడు డైరెక్టర్ శ్రీ.ఎస్ గణేష్, జాయింట్ డైరెక్టర్ శ్రీ. పి . పార్థిభన్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

దేశం కోసం, ధర్మం కోసం పనిచేయండి: కార్యకర్తలకు బీజేపీ పిలుపు

అమరావతి, డిసెంబర్ 24:దేశం కోసం, ధర్మం కోసం నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పలువురు బీజేపీ నేతలు పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో జిల్లా బీజేపీ శిక్ష తరగతులు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన జరిగింది. ఈరోజు ఆరు కాలాంశాలపై వక్తలుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓఒఅ మాధవ్, జిల్లా ఇంచార్జ్ కోడూరు లక్ష్మీ నారాయణ, బీజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సాధించిన ప్రగతిని వివరించారు. పార్టీ నిర్మాణం, బీజేపీ సైద్ధాంతిక భూమిక గురించి కార్యకర్తలకు తెలిపారు.

వందశాతం తొలి డోసు వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తి

హైదరాబాద్, డిసెంబర్ 24:భారతదేశంలో 130కోట్లకు పైగా టీకా డోసులను వేశారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఓ ఘనతని సాధించింది. ఈ రాష్ట్రంలో వంద శాతం తొలి డోసు వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తయింది. ఈ వివరాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. 61 శాతం మందికి రెండో డోసు వ్యాక్సినేషన్ కూడా పూర్తయిందని వివరించారు.వ్యాక్సినేషన్ ను విజయవంతంగా పూర్తి చేయడానికి గ్రామ స్థాయి నుంచి నగరాల వరకు ప్రతి ఒక్క వైద్య సిబ్బంది అంకిత భావంతో పని చేస్తున్నారని? వారి సహకారంతోనే వ్యాక్సినేషన్ కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా కొనసాగుతోందన్నారు. రెండో డోసు వేయించుకోవాల్సిన వారు నిర్ణీత సమయానికల్లా వేయించుకోవాలని సూచించారు. ఒమిక్రాన్ వ్యాపిస్తున్న వేళ రెండో డోసుని అందరూ తప్పకుండా వేయించుకోవాలని వైద్యులు తెలిపారు.

నేషనల్ డోప్ టెస్టింగ్ లాబొరేటరీ ప్రపంచ డోపింగ్ నిరోధక ఏజెన్సీ (వాడా) గుర్తింపును నిలబెట్టుకుంది

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:నేషనల్ డోప్ టెస్టింగ్ లాబొరేటరీ (ఔఆఒ) ప్రపంచ డోపింగ్ నిరోధక ఏజెన్సీ (వాడా) గుర్తింపును తిరిగి పొందింది. ఔఆఒ అక్రిడిటేషన్ పునరుద్ధరించారని చింఆం ద్వారా తెలియజేశారు. దీనితో, ఔఆఒ యాంటీ డోపింగ్ పరీక్షలు అనుబంధ కార్యక్రమాలు తక్షణ ప్రభావంతో పునఃప్రారంభిస్తారు.

ఈ విషయాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ ఈరోజు ఒక ట్వీట్‌లో ప్రకటించారు. అక్రిడిటేషన్ పునరుద్ధరణ క్రీడల్లో అత్యుత్తమ ప్రపంచ ప్రమాణాలను సాధించేందుకు భారతదేశం చేస్తున్న ప్రయత్నాలకు ఊతమిస్తుందని శ్రీ ఠాకూర్ తన

వేములవాడ ముస్లిం కమిటీ అధ్యక్షుడుగా ఎండి అక్రమ్..

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24(నేటినిజం ప్రతినిధి):వేములవాడ ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా ఎండీ అక్రమ్ ను స్థానిక ముస్లింలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక ఈద్గః కబ్రిస్తాన్ లో వేములవాడ మున్సిపల్ పరిధిలోని 8 మసీదుల అధ్యక్షులు, ముస్లిం సోదరుల సమక్షంలో ఈ ఎన్నిక లను నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా సయ్యద్ రసూల్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఉపాధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అక్రమ్ మాట్లాడుతూ..ముస్లిం సోదరుల సం క్షేమం కోసం పాటుపడుతానన్నారు సమన్వయంతో కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మసీద్ అధ్యక్షులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

లాభాలకు బ్రేక్.. నష్టాల్లో ముగిసిన మార్కెట్!

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. వరుసగా మూడు రోజుల పాటు లాభాల్లో దూసుకెళ్లిన మార్కెట్లు ఈ రోజు నష్టాలు మూటగట్టుకున్నాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 190 పాయింట్లు నష్టపోయి 57,124కి పడిపోయింది. నిఫ్టీ 68 పాయింట్లు కోల్పోయి 17,003 వద్ద స్థిరపడింది.

నిఫ్టీలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్, ఒఎన్‌జిసి, ఐచర్ మోటార్స్, ఎన్‌టిపిసి ఎక్కువగా నష్టపోగ.. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఏషియన్ పెయింట్స్, విప్రో ఎక్కువ లాభపడిన వాటిలో ఉన్నాయి. కాగా, ఒమిక్రాన్ కేసులు పెరుగుతుండటం మార్కెట్లపై ప్రభావాన్ని చూపింది.

ఉచిత నీటి పథకానికి సమీపిస్తున్న గడువు

హైదరాబాద్, డిసెంబర్ 24:హైదరాబాద్: నగరంలో నెలకు 20 వేల లీటర్ల ఉచిత తాగునీటిని పొందేందుకు వినియోగదారులు తమ కనెక్షన్ నంబరుకు ఆధార్ అనుసంధానం చేసుకునేందుకు జలమండలి ఈ నెల 31 చివరి గడువు విధించిన విషయం విదితమే. మహానగరంలో మొత్తం 9.84 లక్షల నల్లాలు ఉండగా ఈ నెల 17 వరకు సుమారు 50 శాతం మంది మా త్రమే నమోదు ప్రక్రి యను పూర్తిచేసుకున్నారు. వారం రోజులుగా అన్ని డివిజన్లలో కలిపి సుమారు 20 వేల మంది అనుసంధానం పూర్తి చేసుకున్నట్లు జలమండలి వర్గాలు తెలిపాయి. ఈ నెల 31తో గడువు తీరనుండడంతో ఎంత మంది ముందుకొస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

–ఉచితానికీ బద్ధకమేనా..

నెలకు 20 వేల లీటర్ల ఉచిత నీటి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి జలమండలి 13 నెలల సమయమిచ్చినా సిటీజన్లు ముందుకు రాకపోవడం గమనార్హం. నగరంలో అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్లున్న పలువురు వినియోగదారులు వాటిని అద్దెకిచ్చి ఇతర రాష్ట్రాలు, దేశాల్లో నివాసం ఉంటున్నారు. వీరికి అనుసంధానం చేసుకునే విషయంలో పలు ఇబ్బందులున్నాయి.

వాణిజ్య నల్లాలు మినహా సుమారు 4.10 లక్షల మంది వినియోగదారులు ఈ పథకం కోసం నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ నెల 31తో గడువు ముగియనుండడంతో అర్హత కలిగిన వారంతా దరఖాస్తు చేసుకోవాలని జలమండలి సూచించింది. లేని పక్షంలో ఈ 13 నెలల నీటి బిల్లు చెల్లించాల్సి ఉంటుంది.

ఈ బిల్లుపై పెనాల్టీ, వడ్డీ మాత్రం విధించబోమని బోర్డు స్పష్టం చేసింది. ఒకేసారి వేలల్లో నీటి బిల్లు చూసి వినియోగదారులు బెంబేలెత్తకుండా నాలుగు వాయిదాల్లో 13 నెలల బిల్లును చెల్లించే వెసులుబాటు ను కల్పించనున్నట్లు తెలిపింది.

ఉచిత నీటిపథకానికి వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కూడా నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. అప్పటి నుంచే సదరు వినియోగదారులు నెలకు ఉచితంగా 20 వేల లీటర్ల నీటిని పొందుతారు. అప్పటివరకు నీటి బిల్లు చెల్లించాల్సిందే. (చదవండి: జీహెచ్ఎంసీ పరిధిలో ఇది అతి పెద్ద ఫ్లైఓవర్..)

మీటర్లు తప్పనిసరి...

ప్రతి గృహవినియోగ నల్లాకూ నీటి మీటరును సైతం వినియోగదారులు ఏర్పాటు చేసుకోవాలి. ఇప్పటికే మీటర్లు ఉంటే అవి పని చేసే స్థితిలో ఉండాల్సిందే. ఈ మీటరు రీడింగ్ ఆధారంగా నెలకు 20 వేల లీటర్ల కంటే అధిక వినియోగం ఉన్న వినియోగదారుల నుంచి నీటిబిల్లు విధిగా వసూలు చేయనున్నారు. అపార్ట్‌మెంట్లలో ఉన్న అన్ని ఫ్లాట్ల యజమానులు అనుసంధానాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. లేని పక్షంలో ఆయా ఫ్లాట్ల వినియోగదారులకు నీటి బిల్లులు తథ్యం

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 24(నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ వీధిలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం కాలనీ వాసులతో కలిసి ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని దీప వికాస్ ప్రారంభించారు.

కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతగా గ్రామ గ్రామాన సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. కుల మతాలకతీతంగా, వర్గ విభేదాలు లేకుండా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని దీప వికాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరి సతీష్, మల్లేశం,

మాజీ ఎంపీపీ జక్కుల తిరుపతి గౌడ్, , మహేందర్ రెడ్డి జలవతి రెడ్డి, సురేందర్రావు, శ్రీనివాస్ , రామచంద్రం, రాకేష్ రెడ్డి , గణేష్,ముదిరాజ్ సంఘం సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, రజక సంఘం సభ్యులు, పూసవేర్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

18ఏళ్ల లోపు పిల్లలపై ఒమిక్రాన్ పంజా- మూడు రాష్ట్రాల వారికి హెచ్చరికలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:ప్రపంచ దేశాలన్నింటిని అతలాకుతలం చేస్తుంది ఒమిక్రాన్. కాగా ఒమిక్రాన్ పిల్లలు,18సంవత్సరాలలోపు వారిపై అధికంగా ప్రభావం చూపుతుందట. ప్రపంచారోగ్యసంస్థ సైతం పిల్లలపై కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ వ్యాప్తి ప్రభావం అధికంగా ఉండే అవకాశాలు ఉన్నాయని అంచనా వేసింది. దీనికి అనుగుణంగానే ఒమిక్రాన్ కేసులు నమోదవుతున్నాయి. పిల్లలు, 18 సంవత్సరాల లోపు యుక్త వయస్కులకు ఒమిక్రాన్ వేరియంట్ వేగంగా సోకుతుందంటూ డబ్ల్యూహెచ్ఓ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ సౌమ్యా స్వామినాథన్ ఇదివరకే హెచ్చరించారు. మన దేశంలో కొత్తగా నమోదైన కరోనా ఒమిక్రాన్ వేరియంట్ కేసులు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రత్యేకించి– మూడు రాష్ట్రాల్లో పిల్లల్లో ఒమిక్రాన్ వేరియంట్ లక్షణాలు వెలుగులోకి వచ్చాయి. మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటకల్లో పిల్లలు దీని బారిన పడ్డారు. మొత్తంగా తొమ్మిది పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

ఇక మహారాష్ట్రలో కొత్తగా 23 ఒమిక్రాన్ వేరియంట్ పాజిటివ్ కేసులు నమోదు కాగా.. అందులో నలుగురు 18 సంవత్సరాల్లోపు వారు ఉన్నారు. గుజరాత్‌లో ఏడు కొత్త ఒమిక్రాన్ కేసుల్లో మూడు, కర్నాటకలో 13కు రెండు ఒమిక్రాన్ కేసులు 18 సంవత్సరాల లోపు వారు ఉన్నారు. అలాగే, కర్నాటకలో గత 24 గంటల వ్యవధిలో కొత్తగా 13 ఒమిక్రాన్ పాజిటివ్ కేసులు నమోదుకాగా, అందులో తొమ్మిది సంవత్సరాల వయస్సు ఉన్న ఇద్దరు బాలికలు ఉన్నారు. వీరు విదేశాల నుంచి వచ్చిన వారు కావడం గమనార్హం. అన్ని కోవిడ్ ప్రొటోకాల్స్ పాటించినప్పటికీ.. వైరస్ సోకిందట. అయితే, కొత్తగా నమోదవుతున్నకేసులకలో 18 సంవత్సరాల లోపువారు అధికంగా ఉండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఎందుకంటే ఈ వయస్సు గ్రూప్ లోని వారికి కరోనా టీకాలు ఇంకా మన దేశంలో అందుబాటులోకి రాలేదు. దీంతో ఈ వేరియంట్ పంజా విసిరే అవకాశముందని నిపుణులు తెలిపారు. జనం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉండొద్దని, మాస్క్‌లు తప్పకుండా ధరించాలని తెలిపారు.

జీహెచ్ఎంసీ పరిధిలో ఇది అతి పెద్ద ఫ్లైఓవర్

హైదరాబాద్, డిసెంబర్ 24: జీహెచ్ఎంసీ పరిధిలో ఆరు లేన్లతో అత్యంత పొడవైన (2.71 కి.మీ) షేక్‌పేట ఫ్లైఓవర్, ఒవైసీ? మిధాని ఫ్లైఓవర్ (1.3 కి.మీ) వారంలో ప్రారంభం కానున్నాయి. నగరంలో దాదాపు 11.5 కి.మీ. పొడవైన పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే నాలుగు లేన్లది కాగా, ఆరులేన్ల ఎలివేటెడ్ కారిడార్లలో షేక్‌పేటది అత్యంత పొడవైనదిగా రికార్డుకెక్కనుంది. నాలుగు ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ చిక్కుల్ని తొలగించే ఈ ఫ్లైఓవర్ ఔటర్ రింగ్‌రోడ్డు? ఇన్నర్ రింగ్‌రోడ్డును కలిపే వారధిగానూ మారనుంది. వివరాలిలా ఉన్నాయి.

రెండు ఫ్లై ఓవర్లు వినియోగంలోకి వస్తే ఆయా మార్గాల్లో ప్రయాణించేవారికి ట్రాఫిక్ చిక్కులు తగ్గడంతోపాటు తద్వారా ఇంధన వ్యయం, ప్రయాణ సమయం తగ్గుతాయి. జంక్షన్ల వద్ద కాలుష్యం కూడా తగ్గుతుంది. ఎస్సార్‌డీపీ కింద ఈ రెండు ఫ్లై ఓవర్లతో సహా ఇప్పటి వరకు రూ. 2వేల కోట్ల విలువైన 22 పనులు పూర్తయినట్లు మేయర్ విజయలక్ష్మి తెలిపారు.

గురువారం రెండు ఫ్లై ఓవర్లను పరిశీలించిన ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పురోగతిలో ఉన్న రూ.6 కోట్ల విలువైన 25 పనుల్ని వచ్చే సంవత్సరం పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు పేర్కొన్నారు. పనులు పూర్తయిన రెండు ఫ్లై ఓవర్ల ప్రారంభోత్సవం దాదాపు వారం రోజుల్లో జరిగే అవకాశముం దన్నారు.

సెవెన్‌టూంబ్స్, ఫిల్మ్‌నగర్ మెయిన్‌రోడ్డు, ఓయూకాలనీ, విస్పర్‌వ్యాలీ టీ జంక్షన్ల వద్ద ట్రాఫిక్ చిక్కుల్ని తొలగించే ఈ భారీ ఫ్లైఓవర్ వల్ల నానల్‌నగర్ నుంచి ఖాజాగూడ, అక్కడి నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు వరకు దాదాపు 11 కి.మీ మేర సిగ్నల్ ఫ్రీ ప్రయాణం సాధ్యం కానుంది. కోర్‌సిటీ నుంచి హైటెక్‌సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ల వైపు రాకపోకలు సాగించేవారికి దీని వల్ల ఉపశమనం లభిస్తుంది.

ఇన్నర్ రింగ్‌రోడ్డు (రేతిబౌలి) నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు (గచ్చిబౌలి) వరకు లక్‌డికాపూల్, మెహిదీపట్నం, టోలిచౌకి, గచ్చిబౌలి మార్గాల్లో ప్రయాణించే దాదాపు 4 లక్షల వాహనాలకు భారీ ఊరట. బయోడైవర్సిటీ జంక్షన్? జేఎన్‌టీయూ జంక్షన్ మార్గానికి అనుసంధానంగానూ ఉన్న ఈ ఫ్లైఓవర్ వల్ల దాదాపు 17 కి.మీ మేర (లక్డీకాపూల్– జేఎన్‌టీయూ జంక్షన్) సాఫీ ప్రయాణం సాధ్యమని ఈ ప్రాజెక్ట్ పనులు పర్యవేక్షించిన ఎస్ఈ వెంకటరమణ పేర్కొన్నారు.

ఈ ఫ్లైఓవర్ వినియోగంలోకి వస్తే మిధాని జంక్షన్ వైపు నుంచి ఎల్‌బీనగర్ వైపు వెళ్లే వారికి ఎంతో సదుపాయం. మిధాని, ఒవైసీ జంక్షన్ల వద్ద ప్రస్తుతం ఎదురవుతున్న ఇబ్బందులు తప్పుతాయి. ముఖ్యంగా డీఆర్‌డీఓ, డీఆర్‌డీఏ, ఏఎస్ఎల్ తదితర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి. నగరం తూర్పు ప్రాంతానికి, పాతబస్తీకి వారధిగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఆరాంఘర్ నుంచి ఎల్‌బీనగర్ మార్గంలో ఇబ్బందులుండవన్నారు.

క్రాష్ బారియర్స్, ఫ్రిక్షన్ స్లాబ్స్, స్లాబ్ పానెల్స్ వంటి పనులకు ఆర్‌సీసీ ప్రీకాస్ట్ టెక్నాలజీ వాడినట్లు, దీని వల్ల ఎంతో సమయం కలిసి రావడంతోపాటు మ్యాన్‌పవర్ తగ్గిందని, పని ప్రదేశంలో ప్రమాదాల రిస్క్ తగ్గిందని పనులు పర్యవేక్షించిన ఎస్ఈ దత్తుపంత్ తెలిపారు. దేశంలో ఇలాంటి టెక్నాలజీ హైదరాబాద్‌లోనే తొలిసారి వినియోగించగా, పాతబస్తీలో ఇదే ప్రథమమన్నారు.

సంగారెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హాల్లో జరిగిన జాతీయ వినియోగదారుల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా అధికారులు.

32 సంవత్సరాలుగా దేశానికి అద్భుతమైన సేవ చేసిన ఐఎన్ఎస్ ఖుక్రీ సేవల నుంచి ఉపసంహరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:దేశీయంగా నిర్మించిన మొట్టమొదటి క్షిపణి కొర్వెట్ అయిన ఐఎన్ఎస్ ఖుక్రీని తన సేవల నుంచి ఉపసంహరించారు. 32 సంవత్సరాల అద్భుతమైన సేవ తర్వాత 23 డిసెంబర్ 2021 గురువారం నాడు దీనిని ఉపసంహరించారు. విశాఖపట్నంలో జరిగిన ఓడ వీడుకోలు వేడుకలో జాతీయ పతాకం, నౌకాదళ జెండా, ఉపసంహరణ పతాకాన్ని సూర్యాస్తమయం సమయంలో అవనతం చేశారు. వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్‌గుప్తా, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్–ఇన్–చీఫ్ ఈస్టర్న్ నేవల్ కమాండ్ సమక్షంలో ఈ వీడ్కోలు

కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంతమంది నౌకాదళ మాజీ కమాండింగ్ అధికారులు, పనిచేసి పదవీ విరమణ చేసిన వివిధ అధికారులు కూడా పాల్గొన్నారు. కొర్వెట్‌ను మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ దీనినిఇది పశ్చిమ మరియు తూర్పు నౌకాదళాలలో భాగమైన తనకంటూ ఒక ప్రత్యేకతను కలిగి ఉంది. 23 ఆగస్టు 1989న ఈ నౌకను ముంబయి తీరంలో అప్పటి గౌరవనీయ రక్షా మంత్రి శ్రీ కృష్ణ చంద్ర పంత్, దివంగత కెప్టెన్ మహేంద్ర నాథ్ ముల్లా భార్య శ్రీమతి సుధా ముల్లాలు జాతికి అంకితం చేశారు. ఎంవీసీ కమాండర్ (ప్రస్తుతం వైస్ అడ్మిరల్ రిటైర్డ్) సంజీవ్ భాసిన్ ఈ మేటి రక్షణ నౌకకు మొదటి కమాండింగ్ ఆఫీసర్‌గా

నియమితులయ్యారు. ఈ నౌకకు 28 మంది కమాండింగ్ ఆఫీసర్లు నాయకత్వం వహించారు.. మరియు 6,44,897 నాటికల్ మైళ్ల దూరం ప్రయాణించారు, ఇది భూమి మరియు చంద్రుని మధ్య దూరం కంటే 30 సార్లు లేదా 3 రెట్లు ప్రపంచ వ్యాప్తంగా నావిగేట్ చేయడానికి సమానం. ఈ నౌక భారత సైన్యం యొక్క గూర్ఖా బ్రిగేడ్‌తో అనుబంధంగా ఉంది లెఫ్టినెంట్ జనరల్ పీఎన్ అనంతనారాయణ, ఎస్ఎం, అధ్యక్షుడు గూర్ఖా బ్రిగేడ్,ఘనంగా జరిగిన ఈ వేడుకకు హాజరయ్యారు.

ఎన్.ఎఫ్.డి.సి వివిధ భారతీయ భాషల్లో చలచిత్రాల నిర్మాణం/సహ నిర్మాణం కోసం దరఖాస్తుల ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:నేషనల్ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎఫ్.డి.సి), సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని "వివిధ భారతీయ భాషల్లో చలనచిత్రాల నిర్మాణం" అనే స్కీము ద్వారా వివిధ భాషల్లో చిత్ర నిర్మాణాల కోసం అర్హులైన వ్యక్తుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం ఎన్.ఎఫ్.డి.సి అధికారిక వెబ్ సైట్ ను సందర్శించి, తాము పూర్తి చేసిన దరఖాస్తులను https://nfdcindia.com/apply-now/ కు పంపించగలరు. పూర్తి చేసిన దరఖాస్తులను అభ్యర్థులు నేషనల్ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, ముంబై కార్యాలయం, 6వ అంతస్తు, డిస్కవరీ ఆఫ్ ఇండియా బిల్డింగ్, డా. అనిబిసెంట్ రోడ్, నెహ్రూ సెంటర్, వర్లీ, ముంబై–400 018 కు పంపించవలసి ఉంటుంది.

అంతేకాకుండా, అభ్యర్థులు https://www.nfdcindia.com/contact-us/ ని సందర్శించి, తమ దరఖాస్తులను న్యూ ఢిల్లీ, కోల్ కత్తా, చెన్నై, తిరువనంతపురంలోని ఎన్.ఎఫ్.డి.సి ప్రాంతీయ కార్యాలయాలకు కూడా పంపించవచ్చు.

పూర్తి చేసిన దరఖాస్తులను 2022 జనవరి 31వ తేదీలోపు పంపించవలసి ఉంటుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ – 022 66288 288, తమ సందేహాల నివృత్తి కోసం filmproduction@nfdcindia.com కు కూడా మెయిల్ చేయవచ్చు.

కొత్త వేరియంట్ ను దృష్టి లో పెట్టుకొని మనం జాగరూకత తోను, అప్రమత్తంగాను ఉండాలి: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆ సమావేశం లో కోవిడ్–19 స్థితి మరియు ఓమిక్రాన్, ఆందోళనను కలిగిస్తున్నటువంటి కొత్త వేరియంట్ (విఒసి), కోవిడ్–19 వ్యాప్తి ని నిరోధించడం, ఇంకా దానిని సంబాళించడానికి గాను సార్వజనిక స్వాస్థ్యపరమైన స్పందన తాలూకు ఉపాయాలు, మందుల అందుబాటు సహా ఆరోగ్య సంబంధి మౌలిక సదుపాయాల ను పటిష్టపరచడం, ఆక్సీజన్ సిలిండర్ లు మరియు కంసెన్ట్రేటర్ లు, వెంటిలేటర్ లు, పిఎస్ఎ ప్లాంటు లు, ఐసియు/ఆక్సీజన్ సౌకర్యం కలిగిన పడకలు, మానవ వనరులు, ఐటి సహాయం, ఇంకా టీకాకరణ ఏ స్థాయి లో ఉందీ అనేటటువంటి అంశాలను పరిశీలించడం జరిగింది.

ఉన్నత స్థాయి వ్యాక్సీనేశన్ కవరేజి మరియు ఓమిక్రాన్ వేరియంట్ ఉనికి గల దేశాల లో కేసు లు వృద్ధి పొందుతుండడం పై దృష్టి పెట్టడం తో పాటు గా కొత్త వేరియంట్ ప్రపంచ స్థాయి లో ముమ్మరిస్తున్న స్థితి ని గురించి కూడా అధికారులు ప్రధాన మంత్రి కి సమాచారాన్ని ఇచ్చారు. ఓమిక్రాన్ నేపథ్యం లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) సిఫారసు చేసిన సాంకేతిక అంశాలను, ప్రాధాన్య పూర్వక కార్యాచరణల ను గురించి కూడా వారు ఆయన దృష్టి కి తీసుకు వచ్చారు. దేశం లో కోవిడ్–19 స్థితి మరియు ఓమిక్రాన్ స్థితి ఎలా ఉన్నదీ తెలియ జేయడం తో పాటు కేసు లు ఎక్కువ సంఖ్య లో నమోదు అవుతున్న రాష్ట్రాల ను గురించి, పాజిటివిటీ అధికం గా ఉంటున్న జిల్లాల గురించి, క్లస్టర్ లు ఎక్కడెక్కడ అధిక సంఖ్య లో ఏర్పాటయిందీ వంటి అంశాల ను కూడా వారు ప్రధాన మంత్రి కి నివేదించారు. దేశం లో వెల్లడి అయిన ఓమిక్రాన్ కేసుల వివరాలు, ఆయా వారి ప్రయాణాల వివరాలు, టీకాకరణ ఎంతవరకు వచ్చిందీ, రోగం బారిన పడి చికిత్స తో నయమైన కేసుల ను గురించిన సమచారాన్ని కూడా ఇవ్వడం జరిగింది.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన ఒకటో సలహా ల జాబితా ను రాష్ట్రాల తో పంచుకొన్న తరువాత 2021 నవంబర్ 25వ తేదీ నాటి నుంచి తీసుకొన్న వివిధ చర్యల ను గురించి ప్రధాన మంత్రి కి తెలియ జేయడమైంది. దీనికి అదనం గా అంతర్జాతీయ ప్రయాణికుల కోసం సవరించినటువంటి ట్రావెల్ అడ్వైజరీ, కోవిడ్–19 కి సంబంధించి ప్రజారోగ్య స్పందన చర్యల పై రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల తో నిర్వహించిన సమీక్ష సమావేశాలు, వ్యాక్సీనేశన్ ను ముమ్మరం చేయడం, ఆక్సీజన్ సరఫరా సంబంధి సామగ్రి ఏర్పాటు మొదలైన అంశాల పై ప్రధాన మంత్రి కి వివరించడం జరిగింది.

అధికారుల వద్ద నుంచి సమాచారాన్ని తెలుసుకొన్న తరువాత, ప్రధాన మంత్రి వారిని అన్ని స్థాయిల లో ఉన్నత శ్రేణి నిఘా ను, అప్రమత్తత ను కొనసాగిస్తూ ఉండాలని ఆదేశించారు. కేంద్ర స్థాయి లోనూ 'సంపూర్ణ ప్రభుత్వం' దృష్టి కోణం లో భాగం గా నియంత్రణ మరియు నిర్వహణ తాలూకు సార్వజనిక స్వాస్థ్య ఉపాయాల ను, ప్రయాసల ను సమర్థించడం కోసం రాష్ట్రాల తో కలసి సన్నిహిత సమన్వయం ఏర్పరచుకొని కృషి చేయవలసిందిగా ఆయన ఆదేశించారు. మహమ్మారి కి వ్యతిరేకం గా సక్రియాత్మక, తదేక శ్రద్ధ తో కూడిన, సహకార పూర్వకమైన, సమన్వయభరితమైన పోరాటానికై కేంద్రం అనుసరించే వ్యూహాన్ని భవిష్యత్తు లో అన్ని కార్యాల కు మార్గదర్శి గా స్వీకరించాలి అని అధికారుల కు ప్రధాన మంత్రి ఆదేశాలు ఇచ్చారు.

కొత్త వేరియంట్ వెలుగు లోకి వచ్చిన సంగతి ని గమనించి జాగరూకత తో సావధానం గా ఉండాలి అని ప్రధాన మంత్రి ఆదేశించారు. మహమ్మారి కి వ్యతిరేకం గా చేస్తున్న యుద్ధం ముగిసి పోలేదు. కోవిడ్ నేపథ్యం లో సురక్షిత నడవడిక కు కట్టుబడి ఉండడాన్ని కొనసాగించవలసిన అవసరం ఈ నాటికి కూడా అన్నింటి కంటే మిన్న గా ఉంది అని ఆయన అన్నారు.

రాష్ట్రాల లో జిల్లా స్థాయి నుంచి మొదలయ్యే ఆరోగ్య వ్యవస్థల ను కొత్త వేరియంట్ ద్వారా తలెత్తే ఎటువంటి సవాలు ను అయినా సరే ఎదిరించి నిలబడడం కోసం పటిష్ట పరచేందుకు తగిన చర్యల ను తీసుకోవాలి అని అధికారుల ను ప్రధాన మంత్రి ఆదేశించారు.

ఆక్సీజన్ సరఫరా ఉపకరణాలను సరి అయిన పద్ధతి లో ఏర్పాటు చేసుకోవాలని, మరి అవి పూర్తి స్థాయి లో పని చేస్తూ ఉండేటట్టు రాష్ట్రాలు చూడాలని అధికారుల కు ప్రధాన మంత్రి ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రాల తో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ, మానవ వనరుల కు అవసరమైన శిక్షణ ను ఇవ్వడం, కెపాసిటీ బిల్డింగ్, ఎంబులెన్సులను సకాలం లో అందుబాటు లో ఉంచడం, సంస్థాగత క్వారన్టీన్ కోసం కోవిడ్ సదుపాయాల నిర్వహణ లో రాష్ట్రాల సన్నద్ధత సహా హోమ్ ఐసలేశన్ లో ఉండేవారి ని ప్రభావవంతమైన రీతి లో పర్యవేక్షిస్తూ ఉండటం తో పాటు గా ఆరోగ్య సంబంధి మౌలిక సదుపాయాల సంబంధి వివిధ కంపొనంట్స్ ను సిద్ధంగా ఉంచుకోవడం తాలూకు స్థితి ని సమీక్షిస్తూ ఉండాలని కూడా ఆయన ఆదేశించారు. టెలీ మెడిసిన్, ఇంకా టెలీ కాన్ సల్టేశన్ కోసం ఐటి పరికరాల ను ప్రభావశీలమైన రీతి న ఉపయోగించుకోవాలి అని కూడా అధికారుల ను ఆయన ఆదేశించారు.

సరికొత్త గా క్లస్టర్ ల రూపాన్ని సంతరించుకొంటున్న ప్రాంతాలను మరియు హాట్ స్పాట్ లను నిశితం గా పర్యవేక్షించడం, త్వరిత గతి న ప్రభావవంతమైనటువంటి నిఘా ను కొనసాగించడం చేయాలి అని ఆయన పేర్కొన్నారు. అధిక సంఖ్య లో పాజిటివ్ శాంపిల్స్ ను జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం శీఘ్రం గా ఐఎన్ఎస్ఎసిఒజి (ఎఐంఆఊ) ల్యాబ్స్ కు పంపించే విషయం లో శ్రద్ధ వహించాలి అని ఆయన ఆదేశించారు. సరి అయిన కాలం లో కట్టడి చేయడం మరియు వైద్య చికిత్సను అందించడం కోసం కేసుల ను త్వరిత గతి న గుర్తించడం కోసం పరీక్షల లో వేగాన్ని తీసుకురావాలి అని కూడా ప్రధాన మంత్రి ఆదేశించారు. సంక్రమణ వ్యాప్తి ని అడ్డుకోవడం కోసం కాంటాక్ట్ ట్రేసింగ్ ప్రభావశీలమైన రీతి లో జరపాలి అని ఆయన స్పష్టం చేశారు. టీకామందు ను ఇవ్వడం లో వెనుక పట్టు పట్టిన రాష్ట్రాల కు, కేసు లు పెరుగుతూ ఉన్నటువంటి ప్రాంతాల కు, ఆరోగ్య సంబంధి మౌలిక సదుపాయాలు ఉండవలసిన స్థాయి లో ఉండని ప్రాంతాల స్థితి ని మెరుగుపరచడం లో సహాయాన్ని అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం బృందాల ను పంపించాలి అంటూ అధికారుల కు ప్రధాన మంత్రి ఆదేశాలు ఇచ్చారు.

దేశవ్యాప్తం గా టీకాకరణ లో పురోగతి ని గురించి ప్రధాన మంత్రి కి సమాచారాన్ని ఇవ్వడం జరిగింది. అర్హులైన జనాభా లో 88 శాతాని కి పైగా కోవిడ్–19 టీకా మందు తాలూకు ఒకటో డోజు ను ఇప్పించడం జరిగిందని, అదే మాదిరి గా అర్హత కలిగిన జనాభా లో 60 శాతాని కి పైగా ప్రజలు రెండో డోజు ను ఇవ్వడమైందని ఆయన కు తెలియ జేయడమైంది. ప్రజల ను పోగేసి వారికి టీకామందు ను ఇప్పించడం కోసం 'హర్ ఘర్ దస్తక్' పేరిట చేపట్టిన టీకాకరణ ప్రచార ఉద్యమం ప్రజల కు కోవిడ్–19 టీకా మందు తీసుకొనేటట్లుగా వారిలో ప్రేరణ ను కలిగించడం లో ఉపయోగపడిందని, మరి దీని తో వ్యాక్సీన్ కవరేజీ ని పెంచడం లో ప్రోత్సాహకర ఫలితాలు వచ్చాయని ప్రధాన మంత్రి కి అధికారులు వివరించారు.

అర్హులైన వారు అందరూ కోవిడ్–19 కి వ్యతిరేకం గా పూర్తి స్థాయి లో టీకా మందు అందుకొనేటట్లుగా రాష్ట్రాలు చూడవలసి ఉందని, ఈ దిశ లో అనుకున్న కాలం లోపల సంపూర్ణ లక్ష్యాన్ని సాధించే విధం గా ముందడుగు వేయాలని ప్రధాన మంత్రి ఆదేశించారు.

సమావేశాని కి హాజరైన వారిలో కేబినెట్ సెక్రట్రీ, నీతి ఆయోగ్ లో ఆరోగ్యం విషయాల సభ్యుడు డాక్టర్ వి.కె. పాల్; హోం సెక్రట్రీ శ్రీ ఎ.కె. భల్లా; ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ